




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక








సంపుటి: 4 సంచిక: 19, పేజీలు - 08

సోమవారం, మే 13, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# ఓ పౌరుడా.. ఓటు హక్కును వినియోగించుకో

## - మీ ఓటు ఎంత విలువైనదో తెలుసా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల చేత ఎన్నుకోబడే ప్రభుత్వం ఉండటం ప్రజాస్వామ్యం. అంటే మనల్ని ఎవరు పరిపాలించాలో మనమే డిసైడ్ చేసుకుంటాం. అధికారంలో ఎవరు ఉండాలి అధికారంలో ఉన్న వారు తప్పు దారి పట్టకుండా ప్రతిపక్షంలో ఎవరు ఉండాలో కూడా ప్రజలే నిర్ణయించాలి. రజలు తమ ఓటును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతతం అవుతుంది. దేశంలో ఎప్పుడైనా 60 నుంచి 75 శాతం మధ్య పోలింగ్ నమోదవుతుంది. అంటే పాతిక నుంచి ముప్పై శాతం మంది ఓటర్లు ఓట్లేయడం లేదు. దేశంలో అయితే ఇంకా తక్కువ. గత సార్వత్రిక ఎన్నికల్లో 67 శాతం ఓటింగ్ జరిగింది. మిగిలిన 33 శాతం ఓట్లేస్తే ఫలితం ఎలా ఉండేది.? అదే సమయంలో పల్లెల్లో కన్నా పట్టణాల్లో పోలింగ్ శాతం అతి తక్కువగా ఉంటోంది.

### ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత ఓటు హక్కు వినియోగం

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించి హక్కు ఇచ్చేది ఓటు. మన రాష్ట్ర దేశ స్థితిగతులనే మార్చే శక్తి ఓటుకు ఉంది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. కానీ అది రాజకీయం కాదు. మన బాధ్యత. మన పిల్లలను భవిష్యత్ వేస్తున్న బాట లాంటిది. పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి సిటీల్లో రాను రాను పోలింగ్ తగ్గుతోంది. ప్రభుత్వం పెయిడ్ హాలిడేగా ప్రకటిస్తోంది. ప్రైవేటు సంస్థలు కూడా దీన్ని అమలు చేస్తాయి. అయినా ఓటు వేయడానికి బద్దకిస్తున్నారు.లాంగ్ హాలీడేస్ వచ్చాయని సొంత పనులు చేసుకుంటున్నారు. ఓటు ప్రాధన్యతను గుర్తించలేకపోతున్నారు. సెలవు ఇచ్చి మరీ ఓటు వేయమంటే ప్రజలు వేయడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దేశంలో ప్రజాస్వామిక ఫలాలు అధికంగా అనుభవిస్తున్న విద్యావంతులు, పట్టణ ప్రాంతాలు, మహానగరాల్లోని సంపన్న వర్గాలు ఓటింగ్ పట్ల అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు.

6లో

దేశవ్యాప్తంగా 24 గంటల

# ఉచిత విద్యుత్

## - 10 ఆసక్తికర హామీలు ప్రకటించిన కేజ్రీవాల్





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్న అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర హామీలు ఇచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పది గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా, ఉచిత విద్యుతో పాటు ఢిల్లీకి రాష్ట్రహోదా ఈ హామీల జాబితాలో ఉన్నాయి. భారత్ చైనా సరిహద్దులో చైనా ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామనీ స్పష్టం చేశారు. ఈ సమయంలోనే బీజేపీ హామీలపై విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఫెయిల్ అయ్యాయని, కానీ తమ పార్టీకి హామీలు నెరవేర్చడంలో ట్రాక్ రికార్డ్ ఉందని స్పష్టం చేశారు. ఆర్థిక వెనకబడిన వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీలో నిరంతర విద్యుత్ అందిస్తున్నామని, ఇదే విధంగా దేశవ్యాప్తంగా సరఫరా అయ్యేలా చూస్తామని చెప్పారు. పది హామీల్లో తొలి ప్రాధాన్యం విద్యుత్‌కే ఇచ్చామని వివరించారు. 3 లక్షల మెగావాట్ల విద్యుత్‌ని ఉత్పత్తి చేసే సామర్థ్యం భారత్‌కి ఉందని, కానీ 2 లక్షల మెగావాట్లకే పరిమితం చేస్తున్నారని చెప్పారు. డిమాండ్‌కి మించి విద్యుత్‌ని ఉత్పత్తి చేయొచ్చని అన్నారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో

6లో

# మీకు ఓటరు స్లిప్పు అందలేదా.?

## - సింపుల్‌గా మీరే డౌన్‌లోడ్ చేసుకోండి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో నేడే పోలింగ్ జరగబోతోంది. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు, ఏపీలో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఓటర్లు ఓటు వేసేందుకు వీలుగా ఓటరు స్లిప్‌ల పంపకాలు కూడా జరుగుతున్నాయి. ఎన్నికల సిబ్బంది అయిన బీఎల్‌వోలు మాత్రమే కాక, ఆయా ప్రాంతాల్లో రాజకీయ పార్టీల నేతలు

6లో

ఏపీలో పోలింగ్ ప్రక్రియకు

# ఏర్పాట్లు పూర్తి

## - అలా చేస్తే చర్యలు తప్పవని సీఈవో మీనా వార్నింగ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఆదివారం పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే ఈవీఎంలు, ఇతర సామగ్రి పంపిణీ చేశామని రాత్రి 7 గంటల కల్లా సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా సాగేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎన్నికల బందోబస్తు కోసం రాష్ట్ర పోలీసులతో పాటు తమిళనాడు, కర్ణాటక సహా కేంద్ర బలగాలను సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అంతా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### అలా చేస్తే చర్యలు

పోలింగ్ కేంద్రాల వద్ద ఈసీనిబంధనలు కచ్చితంగా పాటించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఈవో ముకేశ్ కుమార్ మీనా హెచ్చరించారు. 'పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని వెబ్ కాస్టింగ్ ద్వారా




ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఏర్పాట్లు చేశాం. ఓటింగ్ శాతాన్ని అంచనా వేసేలా ప్రత్యేక యాప్స్

6లో

# ఫుట్‌బాల్ ఆడిన సీఎం రేవంత్

## - ప్రొఫెషనల్ ఆటగాడిగా యూత్‌తో పోటీపడి మరీ
## - షూ లేకుండానే ఆడిన రేవంత్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున సీఎం రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిందే. అన్ని తానే దాదాపు 50కిపై గా సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో రేవంత్ పాల్గొన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదైల నాటి నుంచి అలుపనేది లేకుండా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. స్టార్ క్యాంపెయినర్‌గా కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక తెలంగాణలో పోలింగ్ జరగనుండగా, శనివారంతో ప్రచారం ముగిసింది. మరికొన్ని గంటల్లో పోలింగ్ జరగనుండగా అభ్యర్థులు, పార్టీ అధినేతల్లో టెన్షన్ నెలకొంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కూల్‌గా ఫుట్‌బాల్ ఆడారు. నిత్యం



6లో

# రేవంత్ సమర్ధతకు పరీక్ష

## - కీలక మలుపు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు హొరా హొరీగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎంపీ సీట్ల పైన ఫోకస్ చేసింది. అసెంబ్లీ తరహాలోనే మెజార్టీ సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ తిరిగి పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తోంది. బీజేపీ ఈ సారి తమ సత్తా చాటుతామని చెబుతోంది. ఇటు పోలింగ్ కోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. మూడు పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి.

### సర్వం సిద్ధం

మరి కొద్ది గంటల్లో తెలంగాణలో ఎంపీ స్థానాలకు పోలింగ్ ప్రారంభం కానుంది. ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లుపూర్తి చేసింది. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా 400 కోట్లకు పైగా విలువగల డబ్బు, మద్యం, వస్తువులను సీజ్ చేసింది. ఎన్నికల నిఘా, భద్రత కోసం రాష్ట్ర పోలీసులతో పాటు, 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా పెట్టింది.ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు.

ఈనెల 13న తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్లు ఉండగా. ఇందులో సగానికి పైగా మహిళా ఓటర్లే ఉన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకుగాను 13 నియోజక వర్గాల్లో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.



### ప్రత్యేక ఏర్పాట్లు

రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల

6లో

# పీఓకేపై పట్టు కోల్పోతున్న పాకిస్థాన్

## - భారత్‌లో చేరాలని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో డిమాండ్లు

**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో గత కొన్నిరోజులుగా అక్కడి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారు. తమ ప్రాంతంలో ఉన్న వనరులను పాకిస్థాన్ తరలించుకుపోవడంతో అక్కడి జనాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. దీంతో స్థానిక ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇక నిరసనకారులకు ఓ పోలీస్ దొరికిపోవడంతో కొట్టి చంపారు. ఈ నేపథ్యంలోనే అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక అక్కడి ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతూ నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఇక ఈ ప్రదర్శనల్లో భారత జెండాలు కూడా కనిపించడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో కలపాలనే డిమాండ్లు వెల్లువెత్తడం గమనార్హం. ఈ పరిస్థితులు పాకిస్థాన్‌లో భయాన్ని పెంచుతున్నాయి. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో భద్రతా బలగాలు, ప్రజలకు మధ్య తీవ్ర ఘర్షణ ఏర్పడింది. ఈ క్రమంలోనే




6లో

# కోట్లల్లో బెట్టింగులు

## - ఆ స్థానాలకే ఎక్కువ డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశమంతా సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోంది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. మరికొన్ని గంటల్లోనే పోలింగ్ నమోదవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న ఎండలకంటే ఎన్నికలు హీటే ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ఏ స్థానంలో ఏ పార్టీ గెలుస్తుంది, ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయి అంటూ బెట్టింగులు జోరుగా నడుస్తున్నాయి. ఐపీఎల్ బెట్టింగుల కంటే ఎక్కువ ఎన్నికల బెట్టింగులు నడుస్తున్నట్టు సమాచారం. ఇక ఏపీ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు కోడి పందాల్లోనే లక్షల్లో బెట్టింగులు పెట్టే ఆంధ్ర జనం ఇప్పుడు ఎన్నికల్లో కోట్లల్లో బెట్టింగులు పెడుతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ప్రధానంగా కొన్ని ప్రత్యేక



6లో

# కాంగ్రెస్‌పై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

## - చర్యలకు రిక్వెస్ట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణలో శనివారం సాయంత్రం 6 గంటలకే ప్రచార గడువు ముగిసింది. అయితే గడువు పూర్తయిన తరువాత సైతం కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై సీఈవో వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేశారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ఎలాంటి ప్రచారం నిర్వహించరాదు అనే ఎలక్షన్ కమిషన్ నిబంధనల్ని కాంగ్రెస్ పార్టీ ఉల్లంఘించినట్లు తమ ఫిర్యాదులో బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. సోమవారం (మే 13న) ఉదయం పోలింగ్ ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. టీపీసీసీ సైతం సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తోందని అందుకు తగిన ఆధారాలను సమర్పించారు. ఈసీ ఇచ్చిన గడువు ముగిసినా ప్రచారం చేయడంపై చర్యలు తీసుకోవాలని ఈసీతోపాటు తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది.

### మధుయాష్కి గౌడ్ ఇంటి వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాసి గౌడ్ ఇంటి వద్ద ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న తరుణంలో హయత్ నగర్ లోని మధుయాష్కి గౌడ్ నివాసానికి చేరుకుని టీమ్ తనిఖీలు చేపట్టింది. లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన

6లో

# ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్న
# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపర్చండి

## చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**మంథని ( ప్రశ్న న్యూస్)** ఎండి.జమీల్ అహ్మద్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందాం..శ్రీపాద రావు మరియు గడ్డం వెంకటస్వామి గారి ఆశయాలను ముందుకి తీసుకెళ్దాం. విశాఖ ట్రస్ట్ ద్వారా విస్తృత సేవలు అందించడమే కాకుండా నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన గడ్డం వెంకటస్వామి కుటుంబానికి ఉంది.యువ నాయకుడు,మంచి విద్యావంతుడు,మంథని నియోజకవర్గానికి సేవ చేయాలనే తపనతో పార్టీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ మీ ముందుకి వస్తున్నాడు. ఆదరించండి– గెలిపించండి.ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం మీద బి ఆర్ ఎస్ బెదిరింపులు ఏంది ? ఏ అర్హతతో పార్లమెంటు ఎన్నికల్లో ఓటేయాలని అడుగుతున్నారు ?పదేళ్లలో హామీలు అమలు చేయని బారాసాకు విమర్శించే నైతిక హక్కు ఎక్కడిది? టిఆర్ఎస్కు ఎందుకు ఓటేయకూడదో,ఎంత ద్రోహం చేసిందో ఒక్కసారి గమనిద్దాం ప్రజలారా.ప్రజాస్వామ్యంలో ప్రజలు పాలకుల పట్ల అప్రమత్తులై ఉండాలి" అంటాడు అరిస్టాటిల్ . అంటే హామీలు ఇవ్వడం తీయటి మాటలు మాట్లాడడం కోటి దండాలు పెట్టడం అవసరమైతే కాళ్లు పట్టుకున్నప్పటికీ ప్రజలను ఓటర్లను సందర్భం వచ్చినప్పుడు బానిసలుగా చూస్తారని యాచకులుగా మార్చుతారని అరిస్టాటిల్ మాటలోని అంతరార్థాన్ని మనం గ్రహించవలసి ఉంటుంది. ఒక ప్రభుత్వం యొక్క పనితీరును అంచనా వేయడానికి కనీసం ఐదు సంవత్సరాలు అవసరముంటుంది . లిఆరోహణ అవరోహణలు, గత ప్రాలకుల యొక్క వైఫల్యాలు , బడ్జెట్ పరిస్థితులు, ప్రజల యొక్క సహకారం, ప్రతిపక్షాల యొక్క అండదండలు వంటివి ఒక ప్రభుత్వం విజయవంతం కావడానికి ప్రధానంగా దోహదపడే అంశాలు. 2014 నుండి 2023 నవంబర్ వరకు అధికారంలో కొనసాగిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలు మేధావులు బుద్ధి జీవుల అండదండలతో పాటు ప్రతిపక్షాల యొక్క సహకారం వల్లనే ఆమాత్రమైన నెట్టుకు రాగలిగిందని గుర్తించాలి. నాలుగు సంవత్సరాల వరకు ప్రతిపక్షాలతో సహా బుద్ధి జీవులు మేధావులు కవులు కళాకారులు ఎవరూ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదు . ఎందుకంటే కొత్త ప్రభుత్వం కొత్త రాష్ట్రం సమస్యల సుడిగుండంలో ఉంటుంది కనుక అవకాశం ఇవ్వాలి, గడువు కల్పించాలి అనే సంస్కారం ఆనాటి ప్రతిపక్షాలకు మేధావులకు ఉన్నది. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో గత నాలుగు మాసాల క్రితం అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలు ఎప్పుడూ అమలు చేస్తారని కల్లబొల్లి కబుర్లతో ప్రతిపక్షాలకు వేరే ప్రత్యామ్నాయము లేక, వైఫల్యాలు ఓటమిని జీర్ణించుకోలేక ప్రభుత్వాన్ని బెదిరించడానికి పూనుకున్నప్పుడు రాష్ట్రంలోని ప్రజలు రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు స్థిరంగా కొనసాగితేనే ప్రభుత్వ పథకాలు అమలు కావడం, సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా కొనసాగడం, ప్రజల ఆకాంక్షలు నెరవేరే అవకాశం ఉంటుంది అని ప్రజలు గుర్తించాలి.



ఆ రకమైనటువంటి పరిపాలన గత పదేళ్లలో గత ప్రభుత్వం అందించని కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని విస్తృతంగా ప్రజలు ప్రజాస్వామికవాదులు ప్రచారం చేయాలి . అంతేకాదు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఇచ్చిన హామీలను ఏ రకంగా అమలు చేయలేదో తెలుసుకోవలసిన అవసరం కూడా ఉన్నది. పదేళ్లలో అమలు చేయనటువంటి గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు మాసాల్లోనే కాంగ్రెస్ను అమలు చేయాలని డిమాండ్ చేయడం అంటే అర్థం లేని విమర్శ. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ఉండవచ్చు, ఆవేశం గెలుపు లక్ష్యంతో గడువు విధించవచ్చు, కానీ గత ప్రభుత్వం యొక్క వైఫల్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నెట్టుకు రావడమే గగనమైనప్పుడు ఉద్యోగుల వేతనాలు నెలసరి అప్పులను చెల్లించడమే ధీ ప్పలైనప్పుడు ఏ రకంగా హామీలు గ్యారంటీలు నెరవేరుస్తుంది అనే ఇంగిత జ్ఞానం ప్రతిపక్షాలకు ఉండాలి. ఇదే సందర్భంలో బుద్ధి జీవులు మేధావులు ప్రభుత్వ పక్షాన నిలబడి విమర్శించే ప్రతిపక్షాలను ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టవలసిన అవసరం ఆసన్నమైనది . ఈ నేపథ్యంలో 2014లో అధికారానికి రాకముందు టిఆర్ఎస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు పదేళ్లలో ఏ మేరకు అమలు చేసినది? అమలు చేయకుండా హామీలకు మాత్రమే పరిమితమై ప్రజలకు ద్రోహం తలపెట్టిన విషయాల పైన చర్చ చేయాల్సిన అవసరం ఉంది.

అందుకే హామీలు ఏమిటి ? అమలు చేయనివి ఏమిటి ?అనే జాబితాను చర్చించుకోవడం, చర్చించడం పదేళ్లలో అమలు చేయని బీ ఆర్ ఎస్ పార్టీకి ప్రస్తుతం విమర్శించే హక్కు లేదని కరాకండిగా ప్రజా జీవితము నుండి ఎన్నికల్లో ఓట్లను నిరాకరించడం ద్వారా తరిమికొట్టవలసిన అవసరం ఆసన్నమైనది. ప్రతీ ఒక్కరూ తమ యొక్క అమూల్యమైన ఓటు హక్కును సమర్థవంతంగా ఉపయోగించుకొని అభివృద్ధి సంక్షేమంపై భారతదేశ యొక్క ఖ్యాతిని పెంపొందించాలని కోరుతున్నాను.

# లోక్ సభ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఎన్నికలు సజావుగా సాగేలా భారీగా బందోబస్తు : సీపీ తరుణ్ జోషి
- మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్
- రేపు పోలింగ్ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో భారీ భద్రత ఏర్పాట్లు



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** సోమవారం లోక్ సభకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి సైనిక్ పురి భవన్స్ కళాశాల, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, గుర్రగూడ లోని స్ఫూర్తి కళాశాల, మేడ్చల్ లోని హోలీ మేరీ కళాశాలలోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్కడి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ మరియు భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ అధికారులు కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మెటల్ బారికేడ్ వ్యవస్థ యొక్క ప్రయోజనాలు వివరించి, వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మల్కాజి గిరి డీసీపీ పద్మజ, ఏసిపిలు, ఇతర అధికారులు ఉన్నారు.



# పోలింగ్ కట్టుదిట్టం...
# తప్పులు చేస్తే వదలం : సీపీ శ్రీనివాసులు

- పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన
- ఏ సమస్య తలెత్తినా ఉన్నతాధికారులకు చెప్పాలని ఆదేశం
- పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని ఆర్డర్



**మంచిర్యాల (ప్రశ్న న్యూస్ )** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు నేతృత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మే 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈవీఎంల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా, మళ్లీ ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ చేర్చే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి మంచిర్యాల ఎం కన్వెన్షన్ హాలులో సమావేశాన్ని నిర్వహించారు. రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.

### ఫ్రీ అండ్ ఫేర్ ఎలక్షన్స్..

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సీపీ శ్రీనివాసులు సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయాల్సిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించామన్నారు.

### 100 మీటర్ల పరిధిలో గూమికూడవద్దు..

పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాల్సిందే : కమీషనర్ శ్రీనివాసులు

రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలి..

పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.

### మావో ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు..

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.

కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, ఎస్సైలతో పాటు రూట్ మొబైల్స్ ఇంచార్జ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## : డీజీపీ రవి గుప్త

తెలంగాణలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశాం.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినిగించుకోవాలని సూచన



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ , డిజిపి రవి గుప్త అన్నారు. ఈ మేరకు లోక్‌సభ ఎన్నికల నిమిత్తం 73,414 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 500 తెలంగాణ స్పెషల్ ఫోర్స్, 164 సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌తో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. 7 వేల మంది ఇతర రాష్ట్రాల హోంగార్డులతో బందోబస్తు 89 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 173 అంతర్‌జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు.రూ.186 కోట్ల విలువచేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, తనిఖీలకు సంబంధించి 8,863 కేసులు నమోదు చేశామని చెప్పారు.మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో కేంద్ర బలాలతో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకోవైపు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియా కోసం ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు చేశామని , రాష్ట్ర సరిహద్దుల్లో పారామెలిటీ బలగాలతో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని వివరించారు.

# విషాదాంతమైన గ్రాడ్యుయేషన్ ట్రిప్..
# స్కూల్ బస్సు ప్రమాదంలో 11 మంది మృతి

ఇండొనేషియా లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. గ్రాడ్యుయేషన్ ట్రిప్‌కు విద్యార్థులను తీసుకెళ్తున్న స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో సుమారు 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 60 మందికిపైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రాడ్యుయేషన్ ట్రిప్ కు జావా ద్వీప పట్టణం నుంచి ప్రముఖ పర్యాటక ప్రదేశమైన లెంబాంగ్‌కు బయల్దేరారు. వీరు ప్రయాణిస్తున్న బస్సు శనివారం సాయంత్రం 6:48 గంటలకు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి ఓ కారును, మూడు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో తొమ్మిది మంది విద్యార్థులు కాగా, ఒక ఉపాధ్యాయుడు, ద్విచక్ర వాహనదారుడు ఉన్నట్లు జావా ప్రావిన్స్ పోలీసు ప్రతినిధి జూల్స్ అబ్రహం అబాస్ట్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 13 మందికి తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. మరో 40 మందికి స్వల్ప గాయాలైనట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బెట్టింగ్‌కు అలవాటుపడ్డ కుమారుడు..
# ఇనుప రాడ్డుతో కొట్టిచంపిన తండ్రి

మెదక్: బెట్టింగ్‌లకు అలవాటుపడి డబ్బులు పోగొట్టుకున్న కుమారుడిని చంపేశాడో తండ్రి. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం బగిరాత్‌పల్లికి చెందిన ముకేశ్ కుమార్ బెట్టింగ్, జల్సాలకు అలవాటుపడ్డారు. దీంతో దురలవాట్లు మానుకోవాలని ముకేశ్‌ను తండ్రి సత్యనారాయణ హెచ్చరించారు. అయినా వినకుండా బెట్టింగ్ కొనసాగిస్తున్న ముకేశ్.. ఇప్పటివరకు రూ.2 కోట్లు పోగొట్టుకున్నారు. ఎన్నిసార్లు చెప్పినా మారకపోవడంతో శనివారం రాత్రి కుమారుడిపై ఇనుపరాడ్డుతో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన ముకేశ్ మృతి చెందారు. కాగా, ముకేశ్ భారతీయ రైల్వేలో ఉద్యోగి. ప్రస్తుతం చేగుంట మండలం మల్యాలలో పనిచేస్తున్నారు. బెట్టింగ్ కారణంగా మేడ్చల్‌లో ఉన్న ఇల్లు, ప్లాటును అమ్మేశారని కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శస్త్రచికిత్స జరిగిన రెండు నెలలకు..
# పంది కిడ్నీ మార్పిడి రోగి మృతి

ప్రపంచంలోనే మొట్టమొదటిసారి జన్యుపరంగా పంది కిడ్నీ మార్పిడి ద్వారా చరిత్ర సృష్టించిన 62 ఏళ్ల రిచర్డ్ స్లేమాన్ తాజాగా మృతి చెందారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు ప్రకటించారు. రెండు కిడ్నీలు ఫెయిల్ అయిన రిచర్డ్‌కు ఈ ఏడాది మార్చిలో శస్త్రచికిత్స ద్వారా పంది కిడ్నీని అమర్చారు. అమెరికాలోని మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ లో దాదాపు నాలుగు గంటలపాటు ఆపరేషన్ చేసిన వైద్యులు విజయవంతంగా పంది కిడ్నీని అమర్చారు. ఆ తర్వాత రెండు వారాలకు ఆయన్ని వైద్యులు డిశ్చార్జ్ చేశారు. కిడ్నీ అమర్చిన రెండు నెలలకు తాజాగా అతను ప్రాణాలు కోల్పోయాడు. అయితే, అతడి మరణానికి గల కారణాలు మాత్రం కుటుంబ సభ్యులు వెల్లడించలేదు. మరోవైపు రిచర్డ్ మృతిపట్ల మసాచుసెట్స్ ఆసుపత్రి వైద్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పంది కిడ్నీ అమర్చడం వల్లే అతడు మరణించినట్లు ఎలాంటి ఆధారాలూ లేవని వైద్యులు వెల్లడించారు.

# విషాదం.. దైవదర్శనానికి వెళ్తూ గోదావరి నదిలో
# పడి ముగ్గురు మహిళలు మృతి

అమరవాతి : ప్రతివారం దైవదర్శనానికి వెళ్తున్న ముగ్గురు మహిళలు గోదావరినదిలో పడి మృతి చెందిన విషాద ఘటన కోనసీమ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని ఆత్రేయపురం మండలం చిలకలపాడు గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు ప్రతి వారం వాడపల్లి వేంకటేశ్వరస్వామి 9 ని దర్శించుకునేందుకు కాలినడకన బయలు దేరారు. గోదావరి నదిని దాటుతుండగా నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వారు అందులో చిక్కుకుని మృతి చెందారు. మృతులు అనంతలక్ష్మి, కొప్పిరెడ్డి ఏసమ్మ, కర్రి సునితగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

# డివైడర్‌ను ఢీ కొట్టి ఫ్లైఓవర్ పై నుంచి
# కింద పడ్డ యువకులు.. ఇద్దరు మృతి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అతివేగంగా వెళు న్న ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీ కొట్టి నగరంలోని ఓ ఫ్లైఓవర్ పై నుంచి కిందకు పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్ర గాయాలపాలయ్యారు. విశాఖ – ఎన్ఏడీ ఫ్లైఓవర్‌పై శనివారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ముగ్గురు యువకులు బైక్‌పై అతివేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీ కొట్టారు. అనంతరం అదేవేగంతో గాల్లో ఎగిరి ఫ్లైఓవర్ నుంచి ఒక్కసారిగా కింద పడిపోయారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది.

## సంపాదకీయం

# జర ఆలోచించి ఓటు వేయి




ఇందిరమ్మ ఉంటే దేశానికి ఏం కాదు అనుకున్నాం, ఇందిరమ్మ పోయింది, వాజ్పేయి దేశాన్ని కాపాడే సరైనోడు దేశ ప్రజలు అనుకున్నారు, వాజ్పేయి కూడా పోయాడు. మరి వాళ్ళిద్దరూ ధీరులు పోయాక మన దేశాన్ని ఎవరు కాపాడుతున్నారు. దేశాన్ని రక్షించేది రాజకీయ పార్టీలు కాదు, ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఈ మూడు త్రివిధ దళాలే దేశాన్ని రక్షిస్తాయి. ఈ మూడు కానీ గన్ను డౌన్ చేస్తే దేశం ఉండదు. రాజకీయ పార్టీలు కేవలం దేశ సంపదను, సృష్టిస్తాయి పంచబడుతాయి, దేశ రక్షణకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదు. దేశ సంపదను ఎవరైతే ప్రజలకు కరెక్ట్ గా పంచుతారో, ప్రజలను సుభిక్షంగా చూసుకుంటారో, వారికే మన ఓటు ఆలోచించి వేయాలి. మనకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేస్తే ఓడిపోయిన పర్వాలేదు. బంగారం ధర తులం 1 లక్ష రూపాయలు కాబోతుంది అది ఎవరి పుణ్యమో ఆలోచించు, పెట్రోల్ ధర 100 రూపాయలు దాటిపోయింది. ఆ ఓటు విలువ అనేది పోదు, ఏ నాయకుడైతే మన పిల్లల భవిష్యత్తు గురించి, ఉద్యోగాలను కల్పిస్తాడో ఆలోచిస్తాడో అతనికే ఓటు వెయ్యాలి. వారు చెప్పారని వీరు చెప్పారు, డబ్బులు ఇచ్చారు అని వినకుండా మన మనసు ఏమనుకుంటుందో దానికి ఓటు వేయాలి. ఇంకా వారు చెప్పారు విరు చెప్పారని ఓటు వేసుకుంటేపోతే చిన్న పని కూడా వారి దగ్గరికి పోవాల్సి వస్తది. చిన్న పని కూడా నాయకుల దగ్గరికి పోయే రోజులు పోవాలి. అప్పుడే ఓటు విలువ నాయకులకు అర్థం అవుతుంది. ప్రజలకు గౌరవం పెరుగుతుంది. ఓటు వేయి నీకు నచ్చినోడికి వేయి. దేశ అభివృద్ధిని చేసేవాడికి.

# ఈ ప్యాక్ వేసుకుంటే ముఖంపై పేరుకుపోయిన జిడ్డు, దుమ్మూధూళి మటుమాయం







క్రమంగా పెరుగుతోన్న ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని కాపాడుకోవాలంటే.. రోజుకి కనీసం మూడు లీటర్ల మంచినీటితోపాటు కొబ్బరి నీళ్లను తాగాలి. వీలైనంత ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవడంతోపాటు సులభంగా ఇంట్లో తయారు చేసిన ప్యాక్‌లు వేసుకోవడం ద్వారా వేసవిలో కూడా ముఖవర్చస్సుని కాపాడుకోవచ్చు. కప్పు పెరుగులో టేబుల్ స్పూను తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పదినిమిషాలపాటు ఆరనిచ్చి చల్లటి నీటితో కడిగేయాలి. ఈ ప్యాక్ ముఖానికి సహజ సిద్ధమైన మాయిశ్చర్‌ను అందించి కాంతిమంతంగా కనిపించేలా చేస్తుంది.

బాగా పండిన అరకప్పు బొప్పాయి గుజ్జులో రెండు టేబుల్ స్పూన్ల గంధం పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు అప్లై చేసి ఇరవై నిమిషాలపాటు ఆరనివ్వాలి. తరువాత చల్లటి నీటితో కడిగేయాలి. ఈ ప్యాక్ వేసుకోడం వల్ల ముఖంపై పేరుకుపోయిన జిడ్డు, దుమ్మూధూళి వదిలి, చర్మం కాంతివంతంగా కనిపించడమే కాదు, మృదుత్వాన్ని సంతరించుకుంటుంది.

# చట్టం ఉంది... కమిటీలేవి?



కేరళ హైకోర్టు ఈ నెల 17వ తేదీన ఓ కేసులో తీర్పునిస్తూ సినిమా రంగానికి ఒక ఆదేశం జారీ చేసింది. ఆ ఆదేశం ప్రకారం ప్రతి మూవీ ప్రొడక్షన్ హౌస్‌లోనూ తప్పనిసరిగా ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ ఉండి తీరాలి. అక్కడి సినిమారంగంలో ఉన్న మహిళల సమాఖ్య 'ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్' చేసిన న్యాయపోరాటంలో భాగంగా ఈ ఆదేశాన్ని జారీ చేసింది హైకోర్టు. మహిళా చైతన్యం మెండుగా ఉన్న కేరళ రాష్ట్రంలో మహిళలు న్యాయపోరాటంతో సాధించుకున్న విజయం అనే చెప్పాలి. సాధికారత సాధనలో పరుగులు తీస్తున్న మహిళలు ఇంకా జెండర్ వివక్ష నుంచి తప్పించుకోవడానికి పెనుగులాడాల్సిన పరిస్థితి. లైంగిక వేధింపుల నిరోధక చట్టం ఉంది. కానీ చట్టం అమలుకు ఇంకా ఎన్నాళ్లు? ఓ మూడున్నర దశాబ్దాల వెనక్కి, ఈ చట్టం లేని రోజుల్లోకి వెళ్తే... ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్‌ల కేసు గుర్తుకు వచ్చి తీరుతుంది. రూపన్ డియోల్ బజాజ్, ఐఏఎస్ ఆఫీసర్. ఒక మహిళ ఎంత పెద్ద ఆఫీసర్ అయినప్పటికీ పితృస్వామ్య సమాజంలో కేవలం మహిళ మాత్రమేనా! అని సమాజం నివ్వెర పోయిన సంఘటన ఆమె జీవితంలో ఎదురైంది. ఐపీఎస్ ఆఫీసర్ కేపీఎస్ గిల్ నుంచి లైంగికవేధింపును ఎదుర్కోవాల్సి వచ్చిందామె. లైంగిక వేధింపుకు గురయ్యానంటూ న్యాయం చేయమంటూ మనదేశంలో చట్టాన్ని ఆశ్రయించిన తొలి మహిళాధికారి ఆమె. అత్యున్నత స్థాయి అధికారి కావడం వల్లనే ఆమె కనీసం చట్టాన్ని ఆశ్రయించడం అనే సాహసమైనా చేయగలిగారు. అంతకు ముందు ఎంతో మంది చిన్న ఉద్యోగినులు సాటి పురుష ఉద్యోగుల నుంచి వేధింపులు ఎదుర్కొంటూ కూడా నోరు మెదపడానికి ధైర్యం లేని స్థితిలో నలిగిపోయారు. నోరు విప్పిన వాళ్లకు కెరీర్ ప్రశ్నార్థకంగా మారుతూనే వచ్చింది. ఈ నేపథ్యంలో స్త్రీలు ఎదుర్కొంటున్న ఈ వేధింపులకు అడ్డుకట్ట వేయడానికి 2013లో 'సెక్సువల్ హెరాస్‌మెంట్ ఆఫ్ ఉమెన్ యట్ వర్క్ ప్లేస్ (ప్రివెన్షన్, ప్రొహిబిషన్ అండ్ రిడ్రెసల్) యాక్ట్, 2013' వచ్చింది. ఈ చట్టం ప్రకారం పదిమంది ఉద్యోగులు పని చేస్తున్న పని ప్రదేశంలో వారిలో కనీసం ఒక్క మహిళ ఉన్నా సరే... ఈ చట్టం ప్రకారం ఒక కమిటీ ఉండాలి. సంఘటిత రంగాల్లోనే కాక అసంఘటిత రంగాల్లో కూడా ఇలాంటి కమిటీల ఏర్పాటుకు చట్టాలు ఉన్నాయని, సినిమా రంగం గ్లామర్ ఫీల్డ్ కాబట్టి ఇందులో తప్పనిసరి... చెబుతున్నారు ప్రముఖ న్యాయవాది పార్వతి. ఇదే విషయం మీద ప్రముఖ నటి, గతంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌లో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వర్తించిన జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ "మీటూ ఉద్యమ సమయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని ఒక కమిటీ వేసింది. పోలీసు ఉన్నతాధికారులు, యాక్టివిస్టులు, సినిమా ఇండస్ట్రీ నుంచి కొంతమందితో రూపొందిన కమిటీ అది. ఈ కమిటీ విస్తృతి చాలా పెద్దది. లైంగిక వేధింపుల నివారణ మాత్రమే కాదు. ఆడవాళ్లు పని చేసే చోట వాళ్లకు అనువైన వాతావరణం ఉండేటట్లు చూడడం కూడా కమిటీ బాధ్యతే. పెద్ద ఆర్టిస్టులకు సొంత కారవాన్ వంటి ఏర్పాట్లు ఉంటాయి. జూనియర్ ఆర్టిస్టులకు అలాంటివేవీ ఉండవు. వాళ్లు షూటింగ్ సెట్‌లో దుస్తులు మార్చుకోవడానికి గదులు, టాయిలెట్ వసతుల వంటివి ఉండేటట్లు చూడాలి. ఆడిషన్ జరిగేటప్పుడు కెమెరా ఉండి తీరాలి. ఈ చట్టం చెప్పిన నియమాలను ఒక చార్ట్ మీద రాసి ప్రొడక్షన్ హౌస్‌లో తగిలించాలి. మొత్తానికి ఉమెన్ ఫ్రెండ్లీ అట్మాస్ఫియర్ కల్పించడం ఈ చట్టం ఉద్దేశం. అయితే మీటూ సమయంలో పెద్ద కదలిక వచ్చింది. కానీ ఆ తర్వాత కరోనా కారణంగా షూటింగ్‌లు జరగకపోవడం వంటి అనేక కారణాలతో ఈ నియమావళి ప్రాధాన్యం కొంత తగ్గిందనే చెప్పాలి. అయితే 'మా' నుంచి నేను ఒక మహిళగా నా దృష్టికి వచ్చిన అనేక కేసులను పరిష్కరించాను. అలాగే ఫిలిమ్ చాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ కూడా తమ దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరిస్తుంటాయి" అన్నారు. సమాజం అభివృద్ధి చెందుతోంది. ఆలోచన స్థాయులు ఆకాశాన్ని అంటుతున్నాయి. మహిళ విషయంలో... మహిళ అయిన కారణంగా ఆమె ఎదుర్కొంటున్న వేధింపులకు అడ్డుకట్ట వేయడానికి చట్టాలు రూపొందుతున్నాయి. అయితే మనిషి ఆలోచనలను మార్చడంలో వీటి పాత్ర పరిమితంగానే ఉంటోంది. నిజంగా మారాల్సింది మనిషి ఆలోచన. చట్టం వచ్చి దశాబ్దకాలమవుతోంది. ఇంకా కమిటీల నిర్మాణమే పూర్తిస్థాయిలో జరగలేదు. 'అణచివేత' అనే దురాలోచనను రూపుమాపగలిగిన సమాజం రావాలి. అది వివేచనతోనే సాధ్యం.

### కమిటీ ఉంటే కెమెరా ఉన్నట్లే!

సర్వేలియన్స్ కెమెరా నిఘాలో ఉన్నామని తెలిస్తే మనిషి ఎంత బాధ్యతగా వ్యవహరిస్తాడో... పని ప్రదేశంలో ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ ఉన్నప్పుడు కూడా అంతే బాధ్యతగా వ్యవహరిస్తాడు. ప్రొడక్షన్ హౌస్‌లో ఈ కమిటీ ఉంటే... అది మహిళలకు భరోసానిస్తుంది. కమిటీ ఉందనే ధైర్యం మహిళలకు ఉంటుంది, కమిటీ ఉందనే భయం మగవాళ్లలో ఉంటుంది.

# ఫ్రెషర్లకు అదిరిపోయే శుభవార్త..!



భారత కంపెనీలు భారీ ఎత్తున? ఫ్రెషర్ల నియామాకాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉ?న్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో పెద్ద ఎత్తున్న నియామాకాలను జరిపేందుకు కంపెనీలు సిద్ధంగా ఉ?న్నాయని మ్యాన్ పవర్ గ్రూప్ ఎంప్లాయిమెంట్ ఔట్‌లుక్ సర్వే వెల్లడించింది.

### 38 శాతంపైగా..!

వచ్చే మూడు నెలల్లో 38 శాతం కంపెనీలు కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయని సర్వేలో తేలింది. సుమారు 3090 కంపెనీలు కొత్త ఉద్యోగులను నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే మాత్రం నియామకాలు 11 శాతం క్షీణించే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో తమ ఉద్యోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని 55 శాతం, తగ్గొచ్చని 17 శాతం, నియామాకాల్లో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చునని 36 శాతం కంపెనీలు తమ అభిప్రాయాన్ని వెల్లడించాయి. మొత్తంగా చూస్తే 38 శాతం కంపెనీలు ఫ్రెషర్లను నియమించుకునేందుకు సిద్ధంగా ఉ?న్నట్లు తేలింది.

### వీడని భయాలు..!

కరోనా రాకతో పలు కంపెనీలు భారీగా ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. కోవిడ్ ఉధృతి కాస్త తగ్గడంతో కంపెనీలు కొత్త ఉద్యోగుల నియమాకాలపై దృష్టి సారించాయి. అయినప్పటీకి తాజా పరిస్థితులు కంపెనీల్లో భయాలను సృష్టిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ వార్, అధిక ద్రవ్యోల్బణాల నుంచి కంపెనీలకు పెను సవాళ్లు ఎదురుకానున్నాయని మ్యాన్‌పవర్ గ్రూప్ ఎండీ సందీప్ గులాటి తెలిపారు.

### బలంగా భారత స్టార్టప్ వ్యవస్థ..!

భారత్‌లో స్టార్టప్ వ్యవస్థ బలంగా పుంజుకుంటోంది. స్టార్టప్ కంపెనీలకు భారత్ అనువైన దేశంగా మారినట్లు సందీప్ గులాటీ అభిప్రాయపడ్డారు. బలమైన స్టార్టప్ వ్యవస్థను రూపొందించేందుకు గాను కేంద్రం కూడా భారీ ఫండ్‌ను కేటాయిస్తున్నట్లు వివరించారు.

కేంద్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో సుమారు రూ. 283.5 కోట్ల "స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల్లో మహిళల వాటా ఇంకా ఆందోళకరంగానే ఉందని సర్వే తెలిపింది. అత్యధికంగా ఐటీ, సాంకేతికరంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండగా, తరువాత రెస్టారెంట్లు-హొటళ్లు, విద్య, వైద్యం, సామాజిక-ప్రభుత్వ రంగాల్లో నియామాకాలు అధికంగా ఉంటాయని మ్యాన్‌పవర్ గ్రూప్ సర్వే వెల్లడించింది.

# వచ్చే ఏడాది జీడీపీ 8.5శాతమే.. కారణమిదేనా?




వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు అంచనాలను ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ భారీగా తగ్గించేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత్ జీడీపీ 10.3 నుంచి 8.5 శాతానికి మాత్రమే పరిమితం అవుతుందని మంగళవారం పేర్కొంది. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధమేనని, దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతాయని తెలిపింది. కరోనా వేరియంట్ ఒమిక్రాన్ వేవ్ ప్రభావం త్వరగానే తగ్గిపోవడంతో ఆంక్షలు ఉపసంహరించారు. దీంతో జూన్‌తో ముగిసే త్రైమాసికంలో వృద్ధిరేటు పుంజుకునే అవకాశాలు ఉన్నాయని ఫిచ్ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జీడీపీ అంచనాలను స్వల్పంగా పెంచుతున్నట్లు ప్రకటించింది. 2021-22లో జీడీపీ వృద్ధిరేటు 0.6 శాతం పెరిగి 8.7 శాతానికి చేరుతుందని పేర్కొంది. గ్లోబల్ ఎకనమిక్ ఔట్‌లుక్-మార్చి 2022 పేరిట నివేదిక విడుదల చేసింది ఫిచ్. కరోనా మహమ్మారి తర్వాత భారత్ ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటున్నా.. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధంతో ఇంధన సరఫరాపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపింది. ప్రపంచ దేశాలకు ఫ్యూయల్ సరఫరాలో రష్యా వాటా 17 శాతం, నేచురల్ గ్యాస్ సరఫరాలో 12 శాతం వాటా ఉంది. ఇంతకుముందు మరో రేటింగ్ సంస్థ మూడీస్ కూడా జీడీపీ అంచనాలను కుదించి వేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సంవత్సరానికి భారత్ వృద్ధి రేటును 9.1 శాతానికి తగ్గిస్తున్నట్టు మూడీస్ ప్రకటించింది. అధిక ఇంధన, ఎరువుల దిగుమతి బిల్లు కారణంగా ప్రభుత్వ మూలధన వ్యయం పరిమితంగా ఉంటుందన్న కారణంతో తాము గతంలో వేసిన 9.5 శాతం వృద్ధి అంచనాలో కోత విధిస్తున్నట్టు పేర్కొంది.

# పసుపు రాసి..

## ఇలా చేశారంటే ముఖం నల్లబడుతుంది! జాగ్రత్త





వసపిలో పసుపుని





ముఖానికి గానీ, ఒంటికి గానీ పట్టించాలనుకుంటే నేరుగా కాకుండా పెరుగు, శనగపిండిలలో పసుపు కలిపి పట్టించాలి. ఇలాచేస్తే చర్మానికి చల్లదనం అందుతుంది. పసుపు రాసుకుంటే ముఖం రంగు వస్తుందని చాలామంది పసుపు రాసుకుంటూ ఉంటారు. అయితే పసుపు రాసిన తరువాత కడిగేటప్పుడు సాధారణ నీటితో మాత్రమే కడగాలి. సబ్బు, ఫేస్‌వాష్‌లతో కడగకూడదు. వీటితో కడిగితే ముఖం ఉన్నరంగుకంటే మరింత నల్లగా మారుతుంది. పసుపుని చర్మానికి రాసి ఎక్కువ సమయం ఉంచుకోకూడదు. ఆరిన వెంటనే నీటితో కడిగేయాలి. ఇలా చేయకపోతే మచ్చలు, చారలు ఏర్పడతాయి. ఇక చర్మంపై ఉండే అవాంచిత రోమాలను పసుపు తొలగించడంలో ఎంతో సహాయ పడుతుంది. శెనగపిండిని కొద్దిగా పసుపు, పెరుగుతో కలిపి ముఖానికి రాసుకుంటే మంచి ఫలితాన్ని ఇస్తుంది. సహజ నివారణలు వాడటం వలన దుష్ప్రభావాలు తక్కువ.

# దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్.. పోషకాలెన్నో!

## రోజుకో గ్లాస్ తాగితే



స్ట్రాబెరీలో విటమిన్ సి, కె, పీచుపదార్థం, ఫోలిక్ యాసిడ్, మ్యాంగనీస్, పొటా షియం పుష్కలంగా ఉంటాయి. ఇక, దానిమ్మగింజల్లో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, ఇ, కె, ఫోలేట్, పొటాషియం ఉంటాయి. కాబట్టి దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్‌తో పై పోషకాలన్నీ శరీరానికి అంది.. జీర్ణక్రియ సక్రమంగా జరగడంతోపాటు, అధిక రక్తపీడనం నియంత్రణలో ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ఖనిజ పోషకాలు శరీరంలోని మలినాలను తొలగించి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

**దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్ తయారీకి కావలసినవి:** దానిమ్మ గింజలు రెండు కప్పులు, స్ట్రాబెరీలు ఆరు, రాక్‌సాల్ట్ టీస్పూను, జీలకర్రపొడి అరటీస్పూను, నీళ్లు పావు కప్పు, ఐస్ క్యూబ్స్ పది.

**దానిమ్మ స్ట్రాబెరీ జ్యూస్ తయారీ:** స్ట్రాబెరీలను శుభ్రంగా కడిగి ముక్కలుగా తరగాలి. బ్లెండర్‌లో దానిమ్మ గింజలు, స్ట్రాబెరీ ముక్కలు, రాక్ సాల్ట్‌ను వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ అయిన మిశ్రమాన్ని వడగట్టి జ్యూస్‌ను విడిగా తీసుకోవాలి. ఇప్పుడు జ్యూస్‌లో జీలకర్రపొడి, ఐస్‌క్యూబ్స్ వేసి బాగా కలిపి సర్వ్ చేసుకోవాలి. జ్యూస్ మరింత రుచిగా ఉండాలంటే తేనెను కలుపుకోవచ్చు.తాజాగా ఉన్న స్ట్రాబెరీ, దానిమ్మ గింజలతో చేసే ఈడ్రింక్ మంచి రిఫ్రెషింగ్ జ్యూస్‌గా పనిచేస్తుంది. దీనిలో పంచదార వేయకపోవడం, వీగన్, గులెటిన్ ఫ్రీ కూడా కాబట్టి ఉపవాసంలో ఉన్నవారు కూడా ఈ జ్యూస్‌ను నిరభ్యంతరంగా తాగవచ్చు.

# ఘుమఘుమలాడే

## చేపల ఇగురు చేసుకోండిలా!



నోరూరించే చేపల ఇగురు ఇలా సులువుగా తయారు చేసుకోండి.

**చేపల ఇగురు తయారీకి కావలసినవి:** పచ్చి చిన్న చేపలు కేజీ, కారం మూడు టీస్పూన్లు, కరివేపాకు రెండు రెమ్మలు, అల్లం రెండు అంగుళాల ముక్క, పుల్లటి పచ్చి మామిడి కాయ ఒకటి, పచ్చికొబ్బరి తురుము కప్పు, పసుపు చిటికెడు, పచ్చిమిర్చి నాలుగు, ఉప్పు రుచికి సరిపడా.

**గార్నిష్ కోసం:** ఆవాలు టీస్పూను, ఉల్లిపాయ ముక్కలు పావు కప్పు, కరివేపాకు రెమ్మ, ఆయిల్ రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం..** మామిడికాయ తొక్కతీసి ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి చేపలను శుభ్రం చేసి నీచు వాసనలేకుండా ఐదారుసార్లు కడిగి పక్కన పెట్టుకోవాలి అల్లంని తొక్కతీసి పేస్టుచేయాలి పచ్చికొబ్బరి తురుములో పసుపువేసి మెత్తగా రుబ్బుకోవాలి బాణలిలో మామిడికాయ ముక్కలు, కరివేపాకు, అల్లం పేస్టు, పచ్చిమిరపకాయలు, కారం, రుచికి సరిపడా ఉప్పు, కప్పు నీళ్లుపోసి ఉడికించాలి మామిడికాయ ముక్కలు ఉడికిన తరువాత శుభ్రం చేసి పెట్టుకున్న చేపలను వేయాలి చేపలు ఉడికిన తరువాత కొబ్బరి పేస్టు వేసి మరో 10 నిమిషాలు ఉడికించి దించేయాలి ఇప్పుడు తాలింపు బాణలిలో ఆయిల్ వేసి వేడెక్కనివ్వాలి, ఆయిల్ వేడెక్కిన తరువాత ఆవాలు, ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి ఉల్లిపాయలు బ్రౌన్ రంగులోకి మారాక తాలింపుని ఉడికిన చేపల కూరలో వేసి కలుపుకుంటే చేపల ఇగురు రెడీ.

# యాపిల్, నేరేడు..

## జ్యూస్ కలిపి తాగితే.. కలిగే లాభాలివే!



యాపిల్ నేరేడు జ్యూస్‌లో పీచుపదార్థంతోపాటు విటమిన్ సి, విటమిన్ ఏ ఇంకా ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, గ్లూకోజ్, ప్రోటిన్ పోషకాలు శరీరానికి పుష్కలంగా అందుతాయి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాడి సెల్ డ్యామేజ్‌ను నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణవ్యవస్థ, గుండె పనితీరుని క్రమబద్ధీకరిస్తుంది. నోటి ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు, చర్మం నిగారింపుకు తోడ్పడుతుంది. తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి సైతం వేసవిలో ఈ డ్రింక్ చాలా బాగా ఉపయోగపడుతుంది.

**యాపిల్ నేరేడు జ్యూస్ తయారీకి కావలసినవి:** గింజలు తీసేసిన నేరేడు పండ్లు కప్పు, యాపిల్ ముక్కలు కప్పు, బ్లాక్ సాల్ట్ –పావు టీస్పూను, అల్లం చిన్న ముక్క, చాట్ మసాలా చిటికెడు, నిమ్మరసం టేబుల్ స్పూను, ఐస్ క్యూబ్స్ ఐదు, తేనె రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ:** నేరేడు, యాపిల్ ముక్కలు, అల్లం ముక్కలను బ్లెండర్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ముక్కలు నలిగాక, కప్పు నీళ్లు, నిమ్మరసం వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. ఇప్పుడు ఈ జ్యూస్‌ను వడగట్టకుండా గ్లాసులో పోసి, తేనె, చాట్ మసాలా, ఐస్‌క్యూబ్స్ వేసి సర్వ్ చేసుకోవాలి.

# ఒకప్పుడు పేదల

## ఇంటి అవసరం..

### – ఇప్పుడు ఇంట్లో అలంకారంగా!

మట్టి పాత్రలు ఒకప్పుడు పేదల ఇంటి అవసరంగా ఉండేవి. ఇప్పుడు ధనవంతుల ఇళ్ల అలంకారాలుగా మారాయి. ఇంటి అలంకరణలో మట్టి అందాలు దండిగా చేరి నిండుదనాన్నిస్తున్నాయి. వెనకటి రోజులను మళ్లీ నట్టింట చూసుకోవడానికి పట్టణ జీవి మట్టి రూపాలను ఎంచుకుంటున్నాడు. అందుకేనేమో మట్టి.. రంగులద్దుకొని మరీ ముస్తాబవుతోంది. కుండల దొంతర.. సమృద్ధికి కుండల దొంతరలనూ ఓ గుర్తుగా చూస్తుంది ప్రాచీన భారతీయం. ఇప్పుడు ఆ కుండలు ఇల్లాలి చేతిలో ఓ కళగా మారి ఇల్లంతా రాజ్యమేలు తున్నాయి. మంచి నీటి కూజాల దగ్గర్నుంచి .. లివింగ్ రూముల్లో ఆర్ట్ కాన్వాస్ గా.. బాల్కనీల్లో మొక్కలను ఆవరిస్తున్న తొట్టెలు చేరి ఇంటి కళనే మార్చేస్తున్నాయి. వంటపాత్రల హంగామా.. వంట కోసం ఇత్తడిని రీప్లేస్ చేసిన అల్యూమినియం జమానా కూడా పోయి మట్టి పాత్రల ఎరా మొదలైంది. వీటి శోభ వంట గట్టు మీద సరే... డైనింగ్ టేబుల్ మీదా విరాజిల్లుతోంది.. గ్లాసులు, బాటిళ్లుగా! జల్లెడలు, జ్యూసర్లు, ప్లేట్లు, ఇడ్లీ పాత్రలు... ఒక్కటని ఏంటి ఇంట్లో అవసరాలకు ఉపయోగపడే పాత్రలన్నీ మట్టి రూపాలై పెద్ద పెద్ద షాపింగ్‌మాల్స్‌లలోనూ దర్శనమిస్తున్నాయి. ఇందులో టెర్రకోటానే ఆధిపత్యం చూపుతున్నా అక్కడక్కడా మన ప్రాంతీయ నల్ల మట్టీ మెరుస్తోంది. మట్టి సవ్వడి.. అల్యూమినియం, స్టీల్‌తో తయారైన హ్యాంగింగ్ బెల్స్ చేసే సవ్వడి మనకు తెలిసిందే. కానీ, గుడిలో గంటల మాదిరిగా రూపుదాల్చుకున్న మట్టి గంటల అమరికా ఇంటి ముందు కొత్త అందానికి తోరణంగా నిలుస్తోంది. బొమ్మల కథ.. మట్టి గణేశుడు మరెన్నో రూపాలకు ప్రేరణ ఇచ్చాడు. రాజా రాణి ఫేస్ మాస్కులు, వెల్‌కమ్ బొమ్మలు గోడపైన హొయలొలికిస్తున్నాయి. ఇండోర్ ప్లాంట్స్ కోసం తొట్టెలుగానూ సరికొత్త మట్టిరూపాలు కొలువుదీరుతున్నాయి. ఈ మట్టి రూపాలకు పెద్ద మొత్తంలో ధర పెట్టాల్సిన అవసరం లేదు. వందల రూపాయల్లోనే దొరుకుతున్నాయి. రోజూవారీ వాడకంలో.. ఇంటి అలంకరణలో మేలైనవిగా నిలుస్తున్నాయి.



# రుచికరమైన రొయ్యల ములక్కాడతో

## కూర ఇలా సులువుగా తయారు చేసుకోండి



**కావలసినవి:** పచ్చి రొయ్యలు –పావు కేజీ(శుభ్రంచేసి నాలుగైదు సార్లు కడిగి పెట్టుకోవాలి) ములక్కాయలు – రెండు పచ్చిమామిడికాయ – ఒకటి(తొక్కతీసి ముక్కలు తరగాలి) పచ్చిమిర్చి – నాలుగు, ఉల్లిపాయ – పెద్దది ఒకటి కరివేపాకు – నాలుగు రెమ్మలు, ఉప్పు– రుచికి సరిపడా ఆయిల్ – రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు – అరటీస్పూను ఉల్లికాడలు–నాలుగు (సన్నగా తరగాలి) వెల్లుల్లి రెబ్బలు–మూడు (సన్నగా తరగాలి), ఎండు మిర్చి– మూడు.

**కొబ్బరి పేస్టు:** పచ్చికొబ్బరి తురుము –కప్పున్నర, పసుపు – టీస్పూను, కారం అరటీస్పూను, జీలకర్ర పొడి అరటీస్పూను.

**తయారీ..** ముందుగా కొబ్బరి పేస్టుకోసం తీసుకున్న పదార్థాలను బ్లెండర్‌లో వేసి పేస్టులా రుబ్బుకోని పక్కనపెట్టుకోవాలి ఒక గిన్నెలో ములక్కాయలను ముక్కలు చేసి వేయాలి. దీనిలో పచ్చిమామిడికాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగా కరివేపాకు వేసి తగినన్ని నీళ్లు పోసి పదినిమిషాలు పాటు మూతపెట్టి ఉడికించాలి ఈ ముక్కలన్నీ ఉడికిన తరువాత రొయ్యలను వేసి బాగా ఉడికించాలి. రొయ్యలు ఉడికిన తరువాత కొబ్బరి పేస్టు వేసి తిప్పి, ఐదు నిమిషాలు మగ్గనిచ్చి దించేయాలి మరోపాన్‌లో ఆయిల్ వేసి వేడెక్కిన తరువాత, ఆవాలు, ఉల్లికాడల తరుగు, ఎండు మిర్చి, మిగిలిన కరివేపాకు వేసి బాగా వేయించాలి. ఈ తాలింపుని ఉడికించి పెట్టుకున్న రొయ్యల మిశ్రమంలో వేసి తిప్పితే, కూర రెడీ.

# సన్నగా, ఎత్తుగా ఉండి.. వేళ్లు పొడుగ్గా పెరుగుతున్నాయా? జాగ్రత్త గుండెజబ్బులు..



మార్ఫన్ సింగ్రోమ్ అనేది వేర్వేరు అవయవాలకు సంబంధించిఅనేక లక్షణాలను కనబరిచే ఒక వ్యాధి. ఇది పుట్టుకతో వచ్చే జన్యుపరమైన జబ్బు. దీని లక్షణాలు కూడా విలక్షణంగా ఉంటాయి. ఇందులో కండరాలకు, రక్తనాళాలకు వెన్నుదన్ను (సపోర్ట్)గా ఉండే కనెక్టివ్ టిష్యూ దెబ్బతినడం వల్ల వాటికి బలం లోపిస్తుంది. కొందరిలో... మరీ ముఖ్యంగా గర్భిణుల రక్తనాళాలను ప్రభావితం చేసి గుండెను ప్రభావితం చేయవచ్చు. మరికొందరిలో కళ్లు, ఎముకలను కూడా దెబ్బతీయవచ్చు.

**లక్షణాలు** మార్ఫన్ సింగ్రోమ్‌కు గురైన వారు చాలా సన్నగా, ఎత్తుగా ఉంటారు. ఆ సౌష్ఠవంలోనే ఏదో లోపం ఉందనిపించేలా ఎత్తు పెరుగుతారు. కాళ్లూ, చేతులు, వేళ్లూ, కాలివేళ్లూ అన్నీ సాధారణం కంటే పొడుగ్గా ఉంటాయి. వేళ్లు పొడుగ్గా పెరుగుతాయనడానికి ఓ నిదర్శనం ఏమిటంటే... మన బొటనవేలిని అరచేతిలో ఉంచి ముడిచినప్పుడు అది సాధారణంగా అరచేతిలో లోపలే ఉంటుంది. కానీ ఈ జబ్బు ఉన్నవారిలో అరచేయి మూసినప్పుడు బొనటవేలు... పిడికిలి దాటి బయటకు కనిపిస్తుంది. ఎదురొమ్ము ఎముకలు బయటకు పొడుచుకు వచ్చినట్లు కనిపిస్తాయి. మరొకొందరిలో లోపలికి ముడుచుకుపోయినట్లుగా ఉండవచ్చు. పలువరస చక్కగా, తిన్నగా లేకుండా పళ్లన్నీ గుంపులు గుంపులా ఉన్నట్లుగా వస్తాయి. దగ్గరివి మాత్రమే కనిపించడం, దూరం చూపు అంతగా స్పష్టంగా లేకపోవడం ఉంటుంది.

మనందరిలోనూ పాదాలు కొద్దిగా ఒంపు తిరిగి ఆర్చి మాదిరిగా ఉంటాయి. కానీ మార్ఫన్ సింగ్రోమ్ ఉన్నవారి పాదాలు ఫ్లాట్‌గా ఉంటాయి.

గుండెసమస్యలు తలెత్తుతుంటాయి. మరీ ముఖ్యంగా గర్భవతుల్లో ఈ సమస్యలు రావచ్చు.

**గుండె, రక్తనాళాలకు సంబంధించిన సమస్య ఇలా...** గుండెకు సంబంధించిన కీలక ధమని అయోర్టా అనే పెద్ద రక్తనాళం ఉంటుంది. దీని ద్వారానే అన్ని భాగాలకు మంచి రక్తం అందుతుంది. రక్తం అందించే ప్రతి రక్తనాళంలోనూ లోపలివైపున ఇంటిమా అనే పొర, మధ్యపొరగా మీడియా, బయటిపొరగా అడ్వెంటీషియా అనే మూడు పొరలుంటాయి. రక్తప్రసరణ సాఫీగా, సక్రమంగా జరిగిలా చూసేందుకు ఇంటిమా తోడ్పడుతుంది. ఇక మధ్యపొర అయిన మీడియా, బయటి పొర అడ్వెంటీషియాలు బలంగా ఉండేందుకు రక్తనాళం గోడల్లో ఉండే కొలాజెన్, ఎలాస్టిక్ అనే ఫైబర్లు రక్తనాళానికి సపోర్ట్ చేస్తుంటాయి. ఈ ఫైబర్లే రక్తం ఒత్తిడి పెరిగినా... వేగం పెరిగినా... రక్తనాళానికి సాగే గుణాన్ని, ఆ ఒత్తిడిని తట్టుకునే గుణాన్ని ఇస్తాయి. కొందరిలో మార్ఫన్ సింగ్రోమ్ కారణంగా... పుట్టుకతోనే కొలాజెన్ తక్కువగా ఉంటుంది. వారు పెరుగుతున్న కొద్దీ ఉన్న కొద్దిపాటి కొలాజెన్ కాస్తా తగ్గిపోతూ ఉంటుంది. దాంతో రక్తనాళం బలహీనమవుతుంది. ఒక్కోసారి అది వాచిపోయి, దాని పరిమాణం పెరుగుతుంది. దాంతో ఛాతీ నొప్పి, ఊపిరితీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యను అశ్రద్ధ చేస్తే రక్తనాళం పగలడం లేదా రక్తనాళాల గోడలు చీలే అవకాశం ఉంది. అయోర్టా మాత్రమే కాకుండా... మైట్రల్ వాల్వ్‌కు సంబంధించిన సమస్యలు కూడా మార్ఫన్ సింగ్రోమ్‌లో తలెత్తవచ్చు. అంతేకాదు... కిడ్నీలకు రక్తసరఫరా ఆగిపోయి అవి దెబ్బతింటాయి. మెదడుకు రక్తసరఫరా తగ్గి పక్షవాతం వస్తుంది. ఇలా దాదాపు అన్ని అవయవాలూ దెబ్బతిని మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కి దారితీసే ప్రమాదం ఉంది.

**చికిత్స ఎలా?** ఇది పుట్టుకతో వచ్చే జన్యుసంబంధమైన వ్యాధి కావడంతో... వ్యాధి మొత్తానికి ఒకేవిధమైన చికిత్స ఉండదు. దీనితో ఏ అవయవం ప్రభావితమైతే... ఆ అవయవానికి సంబంధించిన చికిత్స అందించాల్సి ఉంటుంది. ఉదాహరణకు అయోర్టా ప్రభావితం అయినప్పుడు, అవసరమైన కొందరిలో 'బెంటాల్స్ ప్రొసిజర్' అనే అత్యవసర శస్త్రచికిత్స ప్రక్రియ ద్వారా పరిస్థితిని చక్కదిద్దాల్సి ఉంటుంది. అలాగే కంటికి సంబంధించిన సమస్యలు చాలా తరచుగా కనిపిస్తుంటాయి. ఉదాహరణకు ఈ బాధితుల్లో సగం మందికి పైగా వారి కళ్లలోని లెన్స్ జారిపోతుంది. అలాగే కాటరాక్ట్, గ్లకోమా వంటివి చాలా చిన్నవయసులోనే, చాలా ముందుగా వస్తుంటాయి. రెటీనా సమస్యలూ ఉంటాయి. ఈ వైవిధ్యమైన లక్షణాలూ, ప్రభావాలు ఉన్నందున... బాధితుల సమస్యకు అనుగుణంగా చికిత్స అవసరమవుతుంది.



# సంస్కారాలు



గృహస్థు పాటించాల్సిన సంస్కారాల గురించి మనకు మన ప్రాచీన మహర్షులు గృహ్య సూత్రాల రూపంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితమే చెప్పి ఉన్నారు. సంస్కారం అంటేనే సంస్కరించునది అని అర్థం. అంటే, ఈ సంస్కారాలు పాటించడం ద్వారా మనిషి సంస్కారవంతుడు అగుచున్నాడు. ఏవిధంగా అయితే మట్టిలో ఇతర ఖనిజలవణాలతో కలిసిపోయి దాదాపుగా మట్టిలాగే దొరికిన బంగారం, సంస్కరించబడి, అనుభవయోగ్యమైన సువర్ణంగా, ఆభరణాలుగా మారుతుందో, అలాగే మనిషి కూడా సంస్కారాలు పాటించడంద్వారా ఉన్నతమైన జీవన విధానాన్ని, పరిపక్వమైన మానసికస్థితిని పొందుచున్నాడు. తద్వారా సమస్తజనాలూ సుఖసంతోషాలతో నివసించగలిగేలా క్రమశిక్షణతో కూడిన నడవడికగల ఒక సర్వోన్నత ధార్మికసమాజాన్ని నిర్మించగలిగాడు. సంస్కారాల సంఖ్యగురించి అభిప్రాయ భేదాలున్నా, లోకంలో ప్రాచుర్యంపొందినవి మాత్రం పదహారే. ఈ పదహారు రకాల సంస్కారాల గురించి, అవి అనుసరించాల్సిన సమయాల గురించి, వాటి విధానాల గురించి, ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. మనిషికి ఈ సంస్కారాలు జరిగినట్లుగా మనకంటికి ఏమైనా మార్పులు కనిపిస్తాయా? అంటే కొన్ని సంస్కారాల తాలూకు మార్పులు కంటికి కనిపిస్తాయి, కొన్ని కనిపించవు. ఎందుకంటే, కొన్ని సంస్కారాలు శరీర సంబంధ వేషభాషలలో మార్పులు తీసుకొస్తే, కొన్ని సంస్కారాలు మానసిక పరిపక్వతనీ, ఉన్నతమైన ఆలోచనావిధానాన్నీ, సామాజిక శ్రేయస్సును కలిగిస్తాయి. శరీర సంబంధ మార్పులు కంటికి కనిపిస్తాయి, కానీ మానసికమైన మార్పులు మాత్రం వారి ప్రవర్తనలో, మాట్లాడే విధానంలో, ఎదుటివారిని గౌరవించే తీరులో, వారు తీసుకునే నిర్ణయాలలో ప్రతిబింబిస్తాయి. ఏది ఏమైనా, 'వస్త్రేణ వపుషా వాచా విద్యయా వినయేనచ వకారైః పంచభిర్యుక్తః నరోభవతి పూజితః' అను ఆర్యోక్తిని అనుసరించి, ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, పంచవకారాలైన వస్త్రం, వేషభాషలు, విద్యా వినయాలను పాటించాలి. వాటిని నేర్పించేది కూడా ఈ సంస్కారాలే. గర్భాధానం మొదలుగాగల పదిహేను సంస్కారాలు మనిషి జీవించి వుండగా జరిపించేవి కాగా, పదహారవ సంస్కారమైన అంత్యేష్టిమాత్రం మనిషి మరణించిన తరువాత జరిపించేది. ఇది మానవశరీరాన్ని అగ్ని మొదలైన పంచభూతాలకు హవిస్సుగా అర్పించే పరమ పవిత్రమైన సంస్కారంగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దాదాపుగా ప్రతి సంస్కారమూ అగ్నిని ఆధారంగాచేసుకునే జరపాలని సమస్త గృహ్యాశాస్త్రాలూ చెప్తున్నాయి. సంస్కారాల వలన సంస్కరింపబడి, దయ ఓర్పు మొదలైన ఆత్మగుణాలు కలిగినవారు పరమపదాన్ని పొందుతారని స్మృతులు చెప్తున్నాయి. సంస్కారాల వరుసక్రమంలో అభిప్రాయ భేదాలున్నా, దాదాపుగా అందరూ అంగీకరించిన వరుసక్రమాన్ని అనుసరించే వాటిని వివరించడం జరుగుతుంది.

# వజ్రాల సీతాకోక చిలుకల బ్యాగు.. విలువెంతో తెలుసా!



రోమ్: సాధారణంగా ఓ హ్యాండ్ బ్యాగు ఖరీదు 500 రూపాయల నుంచి ప్రారంభమై వేలల్లో ఉంటుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన బ్రాండ్స్‌కు చెందిన ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగుల విలువ లక్షల్లో ఉంటుంది. కానీ ఇటలీకి చెందిన ఓ బ్యాగుల కంపెని ఇటీవల తయారు చేసిన బ్యాగు విలువ తెలిస్తే అందరూ నోళ్లు వెల్లబెట్టాల్సిందే. అలిగేటర్(మొసలి జాతికి చెందిన) చర్మంతో తయారు చేసిన ఈ చిన్న బ్యాగు విలువ రూ. 53 కోట్లు అంట. దీంతో ప్రస్తుతం ఇది ప్రపంచంలోని అత్యంత ఖరీదైన బ్యాగు అయ్యింది. అయితే దానికి ఎందుకు అంతా ఖరీదు అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్యాగును వజ్రాలు, మరకత మాణిక్యాలతో పాటు విలువైన రాళ్లతో అలంకరించారు. దీనిని బోరిని మిలానేసి అనే లగ్జరీ లెదర్ హ్యాండ్ బ్యాగుల కంపెనీ తయారు చేసింది. చూడగానే కళ్లు చెదరిలా తయారు చేసిన ఈ బ్యాగును అలిగేటర్ చర్మంతో తయారు చేసిన ఈ బ్యాగుపై తెల్లరంగు బంగారంతో తయారు చేసిన 11 సీతాకోక చిలుకలను అమర్చారు. ఈ సీతాకోక చిలుకలపై మొత్తం 30 క్యారట్ల వజ్రవైఢూర్యాలు, అరుదైన మరకత మాణిక్యాలను పొదిగారు. అయితే ఈ బ్యాగు తయారు చేసేందుకు దాదాపు 1000 గంటలకు పైగా సమయంలో పట్టిందని ఈ సంస్థ వెల్లడించింది. దీనితోపాటు ఇలాంటివే మరో రెండు బ్యాగులను కూడా ఈ సంస్థ తయారు చేసింది. కాగా ఖరీదైన ఈ హ్యాండ్ బ్యాగులను మహాసముద్రాల కాలుష్యంపై అవగాహన కలిగించేందు కోసమే తయారు చేసినట్లు బోరిని మిలానేసి సంస్థ తెలిపింది. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును సముద్ర కాలుష్య నివారణకు వినియోగిస్తామని ఈ సంస్థ వెల్లడించింది. అయితే దీనిని ఇంతవరకు ఎవరూ ఖరీదు చేయలేదని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచలోనే అత్యంత ఖరీదైన ఈ బ్యాగును ఏ సంపన్నులు సొంతం చేసుకుంటారో వేచి చూడాలి.

# పుష్కరతుంగ... భద్రగంగ



జలాన్ని దేవతా రూపంలో తల్లిగా భావించి పూజించడం హిందువుల సంప్రదాయం. నదీస్నానాలు, కోనేటి స్నానాలు, మంగళ స్నానాలు, సముద్ర స్నానాలు... అలాగే తీర్థ యాత్రలు, పుణ్య క్షేత్రాలు దర్శనం... సమస్తం నీటితో ముడిపడి వున్నాయి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. సకల జీవరాశులకు ప్రధానమైన జలస్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. 'తుంగే పానీ.. గంగే స్నానే' అన్నది ఆర్యోక్తి. గంగానదిలో స్నానం చేస్తే ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర జలాలు తాగితే అంతే పుణ్యం వస్తుందని దీనికి అర్థం! అసలు తుంగభద్ర నది ఎలా ఏర్పడిందో తెలుసుకుందాం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో వేయగా శ్రీ మహావిష్ణువు వరాహావతారమెత్తి తన కోరలతో భూమిని సాగరం నుండి పైకెత్తి సర్వజీవులనూ రక్షించాడు. తుంగ (ఎత్తు) నుండి రావడం వల్ల తుంగానదిగానూ, హిరణ్యాక్షుని సంహరించే సమయంలో వరాహరూపుడైన విష్ణువు కుడి కోర నుండి కారిన లాలాజలం భద్రానదిగానూ ఉద్భవించాయి. పుష్కరాలు జరిగే 12 నదులలో తుంగభద్ర ఒకటి. రాష్ట్రంలో చివరి తుంగభద్ర పుష్కరాలు 2008 లో జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి తుంగభద్ర పుష్కరాలు ఇవే. నవగ్రహాల్లో ఒకటైన గురు గ్రహం సంవత్సరానికి ఒకసారి చొప్పున 12 రాశుల్లో పరిభ్రమిస్తుంటుంది. బృహస్పతి మకరరాశిలో ప్రవేశించే సమయంలో తుంగభద్ర నదికి పుష్కరాలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ముక్కోటి దేవతలు ఆ నదిలో కొలువై ఉంటారని, ఈ సమయంలో ఆ నదిలో స్నానమాచరించిన వారి పాపాలు తొలిగి.. పుణ్యం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రముఖ దేవాలయాలను తాకుతూ వెళుతున్న తుంగభద్ర..కర్ణాటక: శృంగేరి (చిక్మగుళూరు), పంపావతి దేవాలయం(కంప్లి), హరిహరేశ్వర దేవాలయం(హంపి). ఆంధ్రప్రదేశ్: రాఘవేంద్రస్వామి ఆలయం, (మంత్రాలయం), శివరామాలయం (గుండ్రేవుల). తెలంగాణ: సంతాన వేణుగోపాలస్వామి ఆలయం (వేణిసోంపురం), వైకుంఠ నారాయణ స్వామి ఆలయం (రాజోళి), సూర్యనారాయణ స్వామి ఆలయం (పుల్లూరు), జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు (అలంపూర్), సంగమేశ్వరాలయం. తుంగ, భద్ర నదులు కలసి కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల నుంచి ప్రవహిస్తాయి. ఈ రెండు నదులు కలిసి తుంగభద్ర నదిగా మారి.. కర్ణాటకలో కృష్ణా పరివాహక ప్రాంతం మీదుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం మేళగనూరు వద్ద ప్రవేశిస్తుంది. తెలంగాణలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద తుంగభద్ర రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అనంతరం పులికల్, రాజోళి, పుల్లూరు మీదుగా సాగుతూ నదీతీరంలో కొలువైన దేవతల పాదాలను అభిషేకిస్తూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. తుంగభద్ర నది రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత సుమారు 90 కిలోమీటర్ల మేర ప్రవహించి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సంగమం

# చేపలో ఎన్ని పోషాకాలున్నాయో..
# తెలుసా...?



హైదరాబాద్ : చేపల పులుసే కాదు, చేపల వేపుడు కూడా అద్భుతంగానే ఉంటుంది. అయితే ఏదో ఒక రూపంలో చేపలను వారంలో కనీసం 2 లేదా 3 సార్లు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. వయస్సు మీద పడడం వల్ల ఎవరికైనా సహజంగానే మతిమరుపు వస్తుంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయట పడవచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందట. జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు. –చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. –చేపలను తరచూ తినడం వల్ల వాటిల్లో ఉండే డోపమైన్, సెరొటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. –చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని

# ప్రకృతిని పరిరక్షించుకోకపోతే విపత్తులు తప్పవు

- తిండిగింజలు - 2.3 కోట్ల టన్నులు - కూరగాయలు - 2.1 కోట్ల టన్నులు - ఏటా మనం వృథా చేస్తున్న ఉత్పత్తులు (ఆహార శుద్ధీకరణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం...)
- పండ్లు- 1.2 కోట్ల టన్నులు - ఈ వృథా మొత్తం విలువ - 440 కోట్ల డాలర్లు (రూ. 32,329 కోట్లు)
- ఈ ఆహార వృథా ద్వారా ఉత్పత్తి అయ్యే చెత్తను కూడా పరిగణనలోకి తీసుకుంటే విలువ: 1,060 కోట్ల డాలర్లు(రూ. 77,885 కోట్లు)

**68 శాతం..** 1970 - 2016 మధ్యకాలంలో తగ్గిపోయిన క్షీరదాలు, పక్షులు, ఉభయ చరాలు, సరిసృపాలు, చేపల సంతతి

**49 శాతం..** భారత్‌లో కేవలం రెండేళ్లలోనే కాలుష్యం బారిన పడ్డ నదీ ప్రవాహాలు. ఢిల్లీలో యమున, దామన్ లోని దామన్ గంగ, ముంబైలోని మీఠీ, హరియాణాలో గగ్గర్, గంగా నదిలోని పలు ప్రాంతాలు ఇందులో ఉన్నాయి.

**భారత్‌లో క్షీణత...** క్షీరదాల సంతతిలో తగ్గుదల 12 శాతం. కప్పల వంటి ఉభయ చరాల్లో 19 శాతం క్షీణత. పక్షుల్లో 3 శాతం తగ్గుదల.

**85 శాతం..** మనిషి కోల్పోయిన చిత్తడినేలల విస్తీర్ణం

**1,000** గంగ నదీ పరీవాహక ప్రాంతంలో ఉపనదులు, ఇతర జల వనరుల ప్రవాహాన్ని అడ్డుకుంటున్న ఆనకట్టల సంఖ్య

**3** తాబేళ్ల వినాశనం విషయంలో భారత్ ర్యాంకు. చైనా, వియత్నాంలో మనకంటే ఎక్కువ విధ్వంసం జరుగుతోంది!

**21.000** లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పీఐ)లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా గమనిస్తున్న జంతుజాలాల సంఖ్య

**0.03 శాతం..** దేశ భౌగోళిక విస్తీర్ణంలో చిత్తడి నేలలు.

**2,500** మన జీవనదుల్లో మిగిలిన గాంజెటిక్ డాల్ఫిన్ల సంఖ్య!

**82 కోట్లు** దేశంలోని 12 నదీ పరీవాహక ప్రాంతాల్లో నీటి సమస్య ఎదుర్కొంటున్న జనాభా.

**గొరిల్లాలు.. బూడిద రంగు చిలకలు** ప్రమాదం అంచుల్లోన ఉన్న జంతుజాలంలో ఇవి రెండు మాత్రమే. ఇంకా అనేకం ఉన్నాయి.

హరివిల్లులో ఏడు రంగుల స్థానంలో ఒక రంగు మాత్రమే ఉంటె? భూమ్మీద తెల్లటి పూలు మాత్రమే పూస్తే? పండ్లు అన్నింటి రుచి ఒకేలా ఉంటే? అబ్బే... ఏం బాగుంటుంది అంటున్నారా? నిజమే. అన్నీ ఒకేలా ఉంటే బోర్ కొట్టేస్తుంది! వైవిధ్యం అనేది మనసుకు ఆనందం కలిగిస్తుంది! ప్రయోజనాలూ బోలెడు! కానీ.. ఈ విషయం మనిషికి పూర్తిగా అర్థమైనట్లు లేదు. ఎందుకంటే.. మన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుందని తెలిసినా... వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితరాల పేరుతో.... అడవులు, నదులు, సరస్సులు, నేలలను నాశనం చేస్తూనే ఉన్నాడు! వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సిద్ధం చేసిన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ –2020 చెబుతున్నది ఇదే! కోవిడ్ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. కోట్ల కేసులు.. లక్షల్లో మరణాలు... ఆర్థిక వ్యవస్థ ఛిద్రం.. ఉద్యోగాల కోత. ఇలా ఎన్నెన్నో సమస్యలకు ఒక వైరస్ కారణమైందంటే ఆశ్చర్యం అనిపించక మానదు. కానీ.. కోట్ల సంవత్సరాలపాటు జంతువుల్లో నిక్షేపంగా బతికిన ఈ వైరస్‌లు ఈ మధ్య కాలంలో మనిషికి ఎందుకు సంక్రమిస్తున్నాయో.. కారణమేమిటో మీరెప్పుడైనా ఆలోచించారా? హెచ్1ఎన్1 కానివ్వండి, చికెన్ గున్యా కానివ్వండి. స్వైన్‌ఫ్లూ కానివ్వండి అన్నీ జంతువుల నుంచి మనిషికి సోకిన వ్యాధులే. ఇప్పుడు కోవిడ్%--%19 కూడా. మనిషి ఎప్పుడైతే అటవీ సంపదను తన స్వార్థం కోసం విచ్చలవిడిగా వాడటం మొదలుపెట్టాడో అప్పటి నుంచే ఈ సమస్య కూడా పెరగడం మొదలైందని అంటారు నిపుణులు. ప్రకృతిని, జీవజాలాన్ని పరిరక్షించుకోవడం ఇప్పటికైనా నేర్చుకోకపోతే కోవిడ్%--%19 తరహా విపత్తులు మరిన్ని ఎదుర్కోక తప్పదని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ %--%2020లో స్పష్టం చేసింది. రెండేళ్లకు ఒకసారి విడుదల చేసే లివింగ్ ప్లానెట్ రిపోర్ట్‌ను ఈసారి దాదాపు 125 మంది నిపుణులు కలిసి సిద్ధం చేశారు. 1970 నుంచి 2016 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 21 వేల క్షీరదాలు, పక్షులు, జలచరాలు, సరిసృపాలు సంతతిని పరిశీలిస్తూ సిద్ధం చేసిన ఈ నివేదిక దాదాపు 164 పేజీల నిడివి ఉంది. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ పరిశీలించిన వాటిల్లో మూడింట రెండు వంతుల జంతుజాలం క్షీణావస్థలో ఉంది. మొక్కల విషయానికొస్తే... ప్రతి ఐదింటిలో ఒకటి అంతరించిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు నివేదిక చెబుతోంది. గత ఏడాది ఉష్ణమండల ప్రాంతాల్లోని అడవులనే పరిగణనలోకి తీసుకుంటే.. ఆరుసెకన్లకు రెండు ఎకరాల చొప్పున నష్టపోయామని నివేదిక తెలిపింది. అడవులు నరికివేసి వ్యవసాయం చేయడం మొదలుకొని నదీజలాల కాలుష్యంతో జలచరాలకు ముప్పు తేవడం వరకూ అన్నింటి ఫలితంగా భూమి ఇప్పుడు అత్యవసర సాయం కోరుతూ ఆక్రందనలు చేస్తోందని వివరించింది. ఈ పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేకపోతే ఇంకో పదేళ్లలో సరిచేసుకునేందుకు వీలు కానంత పెద్ద ప్రమాదంలో పడతామని హెచ్చరించింది. అయితే ఇప్పటికైనా పరిస్థితి మించిపోలేదని, దేశాలన్నీ కలిసికట్టుగా పచ్చ'ధనం' పండిస్తే.. వినియోగం విషయంలో మనల్ని మనం మార్చు కోగలిగితే భూమి మరికొన్ని కాలాలపాటు పచ్చగా ఉండేందుకు అవకాశం లేకపోలేదని చెబుతోంది ఈ నివేదిక.

**ఇవీ కారణాలు** భూ వినియోగంలో మార్పులు. అటవీ విస్తీర్ణం వేగంగా తగ్గిపోతూ ఉండటం, జంతుజాలాల ఆవాస యోగ్య ప్రాంతాలు కుంచించుకుపోవడం జీవవైవిధ్యం తగ్గుదలకు ఒక కారణం. ప్రకృతి వనరుల విచ్చలవిడి వాడకం రెండో కారణం. ఇన్వేసివ్ స్పీషీస్ (ఇతర జీవావరణాల నుంచి వచ్చిన జంతువులు, పక్షులు, మొక్కలు) మూడో కారణం. నాలుగవ, ఐదవ కారణాలుగా కాలుష్యం, వాతావరణ మార్పులను పేర్కొనవచ్చు. భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జీవ వైవిధ్యతలో తగ్గుదలకు ప్రధానంగా వాటి ఆవాస ప్రాంత నష్టం కారణం కాగా.. ఇన్వేసివ్ స్పీషీస్, వ్యాధులు, అతి వాడకం ఇతర కారణాలుగా కనిపిస్తున్నాయి. భారత్‌లో నగరీకరణ, వ్యవసాయ కార్యకలాపాలు, కాలుష్యం వంటి కారణాల వల్ల చిత్తడి నేలలు దాదాపు లేకుండా పోయాయని లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అటవీ ప్రాంతాలు తగ్గడంతో జంతు సమూహాల్లోని సంఖ్య కూడా తగ్గిపోతోందని, ఇది కాస్తా సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతోపాటు వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతోందని ఈ నివేదిక తెలిపింది. గత ఏడాది భారత్‌లో అటవీ భూములను ఇతర అవసరాల కోసం మళ్లించాలన్న అభ్యర్థనలు దాదాపు 240 వరకూ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాగా.. సుమారు 99 శాతం ప్రతిపాదనలకు అనుమతి లభించిందని ఈ నివేదిక తెలిపింది.

**సమీకృత విధానంతోనే పరిష్కారం...** వేగంగా తగ్గిపోతున్న జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించాలన్నా, తద్వారా మానవ మనుగడను మరింత సుస్థిరం చేసుకోవాలన్నా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాల్సిందే. ఆహార ఉత్పత్తిని, వాణిజ్యాన్ని మరింత ప్రకృతి అనుకూలమైన పద్ధతుల్లో చేపట్టడం ఇందులో ఒకటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఆహారంలో కనీసం మూడో వంతు వృథాగా చెత్తబుట్టల్లోకి చేరుతుండటం జీవవైవిధ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ఈ వృథా కారణంగా గాల్లోకి చేరుతున్న విషవాయువులు వైమానిక రంగ ఉద్గారాల కంటే ఎక్కువగా ఆరు శాతం వరకూ ఉండటం గమనార్హం. ఆహార రంగం ద్వారా వెలువడుతున్న విషవాయువుల్లో 24 శాతం సరఫరా నష్టాలు, వినియోగదారులు వృథా చేయడమేనని నివేదిక తెలిపింది. ఈ నష్టాలన్నింటినీ తగ్గించుకోగలిగితే జీవవైవిధ్యం పెంపునకు తోడ్పడినట్లే. భారత్ విషయానికి వస్తే.. ఉత్పత్తి అవుతున్న ఆహారంలో వృథా అవుతున్నది దాదాపు 40 శాతం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటివి ఈ నష్టాన్ని 10 నుంచి 15 శాతంగా మాత్రమే చెబుతున్నా అంతర్జాతీయ సంస్థలు 40 శాతంగా లెక్కవేస్తున్నాయి. జంతుజాలాన్ని, ప్రకృతిని పరిరక్షించడం జీవవైవిధ్యం కోసం కీలకమైనప్పటికీ కేవలం ఈ చర్యల ద్వారా మాత్రమే పరిస్థితిని పారిశ్రామిక విప్లవం మునుపటి స్థాయికి తీసుకువెళ్లలేమని వీటికి ఇతర అంశాలూ కూడా జోడిస్తేనే మేలు జరుగుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది.



ప్రజాప్రశ్న



# ఓ పౌరుడా.. ఓటు హక్కును వినియోగించుకో

### చదువుకున్న వారే ఎక్కువగా ఓటేయడం లేదా.?

ప్రజాస్వామ్యానికి ఓటే ఊపిరి. ఓటింగ్ ఎంత తక్కువగా జరిగితే ప్రజాస్వామ్యం అంత బలహీనపడినట్లే. ఎంత ఎక్కువగా జరిగితే అంత చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం ఉన్నట్లు. కానీ మన దేశంలో ఓటింగ్ రాను రాను తగ్గిపోతోంది. పంచాయతీల ఎన్నికల్లో 90 శాతం వరూ ఉండేపోలింగ్ అసెంబ్లీ ఎన్నికలకు 80 శాతం పార్లమెంట్ ఎన్నికలకు అరవై శాతానికి పడిపోతోంది. అంటే ప్రజలు ఓట్లేసే విషయంలో ప్రాధాన్యతలను తగ్గించుకుంటూ వస్తున్నారు. స్థానిక ప్రభుత్వాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి లోక్ సభ ఎన్నికలకు వచ్చే సరికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు . ఎన్నికల్లో ఓటేసేవారు తగ్గిపోతున్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రెండు విడతల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు.

### మూడు విడతల్లో తగ్గిన పోలింగ్

మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. కానీ అది ఓ కారణమే అనుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికుల అంచే పంచాయతీ , వార్డు సభ్యుల ఎన్నికలు ఇప్పుడు పెడితే 90 శాతానికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకుంటారు. తమ పంచాయతీ ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు దూరాభారమైనా వస్తారు. అసెంబ్లీ ఎన్నికల విషయంలోనూ అంతే. కాకపోతే ఇక్కడ ఆసక్తి కాస్త తగ్గుతుంది. లోక్ సభకు వచ్చే సరికి ఇంకా తగ్గుతుంది. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. అక్కడ ఎనభై శాతం వరకూ పోలింగ్ జరుగుతుంది. కానీ తెలంగాణలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ మాత్రమే జరుగుతోంది. గత అసెంబ్లీ కన్నా ఓటింగ్ భారీగా తగ్గే అవకాశాలు ఉన్నాయి.

### జయాపజయాలు తారుమారు చేస్తున్న తగ్గే పోలింగ్

తగ్గిపోతున్న ఓటింగ్ విజేతల జయాపజయాలను తారుమారు చేస్తోంది. గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు. ఎవరికి అనుకూలంగా మారే అవకాశం ఉన్నా ప్రజాస్వామ్యం మాత్రం ఓడిపోతుదంని అనుకోవచ్చు. ఎందుకంటే మనది మెజార్టీ ప్రజాస్వామ్యం. అంటే వంద ఓట్లు ఉంటే 51 ఓట్లు తెచ్చుకున్న వారు పాలకులు కాలేరు. 31 శాతం ఓట్లు తెచ్చుకున్న వారూ పాలకులు అవుతున్నారు. కేంద్రంలో తిరుగులేని మెజార్టీతో అధికారం చేపట్టిన బీజేపీ కి వచ్చిన ఓట్లు 36 శాతమే. ఇతర పార్టీలు ఓట్లు చీల్చడంతో ఇది సాధ్యమయింది. ఓటేసేవారు తగ్గే కొద్దీ మెజార్టీ ప్రజల మద్దతు లేకపోయినా ప్రభుత్వాలు ఏర్పాటు చేసే సందర్భాలు పెరుగుతూ ఉంటాయి. అందుకే ప్రజలు ఓటింగ్ ను తమ ప్రయారిటీగా మార్చుకోవాల్సి ఉందన్న అభిప్రాయం ప్రాజస్వామ్య నిపుణుల్లో ఉంది.

### ఓటర్ల జాబితాలో పొరపాట్లూ కారణమే

ఓటు వినియోగం పర్సంటేజీ తక్కువగా నమోదవడానికి ఓటర్ల జాబితాలో పొరపాట్లు కూడా కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, దరఖాస్తు చేసుకున్నా ఓటు ఇవ్వకపోవడం, అలాగే ఊళ్లలో ఓట్లు ఉన్నా డూప్లికేటింగ్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఓటర్ జాబితాల్లో అక్రమాలు పెరిగిపోతూండటం ఈసీ రాజకీయ ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేకపోవడం కూడా సమస్యే.

## మీకు ఓటరు స్లిప్పు అందలేదా.?

ఓటరు స్లిప్పులను పంపే ఏర్పాటు చేస్తున్నారు. అయితే కొంతమందికి స్లిప్స్ అందుతున్నప్పటికీ మరికొందరికి మాత్రం అందడంలేదు. ఓటరు స్లిప్ లేకపోతే ఇక తాము ఓటు వేయడానికి అనర్హులమని చాలా మంది అనుకుంటారు. కానీ, ఓటరు స్లిప్ లేకపోయినా ఓటు వేయవచ్చు. ఓటరు స్లిప్ అందని వారు దాన్ని తామంత తామే డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఎన్నికల సంఘం ఒక వెబ్ సైట్‌ను అందుబాటులో ఉంచింది. ఓటరు సమాచారంతో కూడిన ఈ స్లిప్ ను డౌన్ లోడ్ చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ సులభమైన విధానాన్ని రూపొందించింది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన ఓటర్ హెల్ప్ లైన్ అనే యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత వివరాలను నమోదు చేసి ఓటరు స్లిప్పును పొందవచ్చు. దాన్ని డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లో చూపిస్తే ఓటు వేయవచ్చు.

### ఇంకా సులభంగా

ఈసీఐ స్పేస్ ఓటరు ఐడి నెంబరు ఎంటర్ చేసి 1950కి ఎస్ఎంఎస్ చేయాలి. ఇలా చేయగానే 15 సెకన్లలో ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది.

### ఓటరు స్లిప్ పై ఉండేవి ఇవే

ఓటర్ స్లిప్ మీద ఓటరు పూర్తి పేరు, వయసు, లింగం, అసెంబ్లీ నియోజవకవర్గం, పోలింగ్ బూత్ పేరు, పోలింగ్ రూం నంబర్, పోలింగ్ తేదీ, సమయంతోపాటు ఆ స్లిప్‌లో క్యూఆర్ కోడ్ ఉంటుంది. దీన్ని స్కాన్ చేస్తే ఓటరు వివరాలు అన్నీ తెలుసుకోవచ్చు.

### పోలింగ్ కేంద్రం ఎక్కడో ఇలా తెలుసుకోవచ్చు?

హైదరాబాద్‌లో ఓటర్ల కోసం జీహెచ్ఎంసీ 'పోల్ క్యూ రూట్' అనే వెబ్ లింకును అందుబాటులోకి తెచ్చింది. జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మై జీహెచ్ఎంసీ మొబైల్ యాప్ హోమ్ స్క్రీన్‌పై ఈ లింకును జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ ఉంచేలా చేశారు. పోలింగ్ రోజున ఓటర్లు ఆ లింకును ఓపెన్ చేసి.. తమ అసెంబ్లీ సీటు పేరు, పోలింగ్ కేంద్రం పేరును ఎంచుకుంటే ఆ పోలింగ్ బూత్ లో ఎంతమంది వరుసలో ఉన్నారో అక్కడికి ఎలా వెళ్లాలో తెలిపే గూగుల్ మ్యాప్‌లు ఓపెన్ అవుతాయి.

## పీఓకేపై పట్టు కోల్పోతున్న పాకిస్థాన్

పాకిస్తాన్ చేతుల నుంచి పాక్ ఆక్రమిత కాశ్మీర్ జారిపోతున్నట్లు తెలుస్తోంది. స్వతంత్ర్యం కోసం అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలతో వీధుల్లోకి వస్తున్నారు. ఈ నిరసనల్లో భారత్ జెండాలను ప్రదర్శిస్తున్నారు. దీంతోపాటు భారత్‌లో తమను విలీనం చేయాలని రావల్‌కోట్‌లో పోస్టర్లు వెలువడ్డాయి. ఆ తర్వాత నిరసనకారులపై దాడి జరగడంతో ఈ పరిణామాలు పాకిస్తాన్‌లో గుబులు రేపుతున్నాయి.అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటం పీఓకేలో ఉన్న వనరులను స్థానిక ప్రజలకు కాకుండా పాక్‌లోని ఇతర ప్రాంతాలకు ప్రభుత్వం తరలించుకుపోవడంతో స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోంది. ఇక పీఓకే ప్రజలకు కనీసం గోధుమలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో పాక్ ప్రభుత్వం ఉంది. దీనికితోడు విద్యుత్ ఛార్జీలపై కూడా భారీగా పన్నులు పెంచడం అక్కడి ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని పెంచుతున్నాయి. అంతేకాకుండా పీఓకేలోని హైడల్ పవర్ ప్రాజెక్టులో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను పాకిస్తాన్‌లోని ఇతర ప్రాంతాలు, నగరాలకు సరఫరా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో తమ ప్రాంతంలో ప్రజల హక్కుల కోసం ఉద్యమం చేస్తున్నారు. ఇక పీఓకేలో జరుగుతున్న నిరసనలను అణిచివేసేందుకు పాక్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇక ఆ ఆందోళనలు కాస్తా హింసాత్మకంగా మారడంతో అక్కడి ప్రభుత్వం పోలీసులకు రంగంలోకి దింపింది. దీంతో వారు ప్రజల పైకి కాల్పుల వర్షం కురిపించింది. ఇవన్ని పరిణామాలను చూస్తే త్వరలోనే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై పాక్ పట్టుకోల్పోతోందని నిపుణులు చెబుతున్నారు.ఇక తీవ్ర ఆగ్రహంగా ఉన్న నిరసనకారులు మిలిటరీ ఇంటెలిజెన్స్ వాహనాలు, పోలీస్ వాహనాలు తగలబెడుతున్నారు. పీఓకేలోని దద్యాల్ ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజల పైకి టియర్ గ్యాస్ ప్రయోగించడంతో ఇద్దరు బాలికలు చనిపోయారు.

దీంతో నిరసనకారుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. మానవహక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా 10 జిల్లాల్లో నిరసనలు తీవ్రం అయ్యాయి. అయితే పాక్ ప్రభుత్వం, పీఓకేకు ఫిబ్రవరిలో కుదిరిన ఒప్పందంపై పాక్ ప్రభుత్వం కట్టుబడి లేనందుకు జమ్మూ కాశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఈ నిరసనలకు పిలుపునిచ్చింది. మరోవైపు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు బీజేపీ నేతలు త్వరలోనే పీఓకే భారత్‌లో కలుస్తుందని ఇటీవల చేస్తున్న వ్యాఖ్యల వేళ ఆ ప్రాంతంలో ఈ ఘర్షణలు చెలరేగడం తీవ్ర ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జమ్మూ కాశ్మీర్ వాసులకు భారత ప్రభుత్వం రేషన్, కరెంట్ వంటి అన్ని వసతులు అందిస్తుండటంతో భారత్‌లో కలిసేందుకు పీఓకే వాసుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఇక పీఓకేలోని చాలా మందికి జమ్మూ కాశ్మీర్‌తో సంబంధాలు ఉండటంతో.. రెండు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి భారత్‌లో చేరేందుకే ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా భారత్‌లో విలీనం కావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## ఏపీలో పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

తీసుకొచ్చాం. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లను అడ్డుకుంటే చర్యలు తప్పవు. సీవిజిల్ లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా ప్రలోభాలకు అడ్డుకట్ట వేశాం. అర్బన్ ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించేలా చర్యలు చేపట్టాం. వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా కృషి చేస్తున్నాం. జీరో వయలెన్స్, నో రీపోలింగ్ లక్ష్యంగా ఎన్నికల నిర్వహణ చేపడుతున్నాం. 74 శాతం మేరకు పోలింగ్ స్టేషన్లలో వెబ్ కామ్స్ పెట్టాం. పోలింగ్ కేంద్రాల లోపల, వెలుపల వెబ్ కామ్స్ అమర్చాం. పోల్ డేటా మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తాం.' అని వెల్లడించారు.

### దుష్ప్రచారంపై ఆగ్రహం

మరోవైపు, ఓటింగ్ లో ఉపయోగించే సిరాపై జరుగుతున్న దుష్ప్రచారంపై సీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు తాము ఓటు వేశామని చూపుడు వేలు చూపిస్తూ ఉండడం ఈ మధ్య ట్రెండింగ్ గా ఉంది. అయితే, ఎన్నికల సిబ్బంది వాడే ఈ ఇంకు చాలా ప్రత్యేకమైనది. ఒక్కసారి ఆ సిరాను చూపుడు వేలుపై రాస్తే అది అస్సలు చెరిగిపోకుండా ఉంటుంది. కాగా, చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును వినియోగించుకోకుండా చూడాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని ఆయన ఖండించారు. చెరగని సిరా ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, ఈ సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని మరెవరికీ ఇది అందుబాటులో ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సిరా భారతీయ ఎన్నికల సంఘం వద్ద కాకుండా ఇతరులు ఎవరికైనా అందుబాటులో ఉంటుందనేది పూర్తిగా తప్పుడు ప్రచారమని అన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఎన్నికల విధులకు వెళ్లే ఉద్యోగులకు శుభవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల విధులకు వెళ్లే ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సంఘం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ నెల 13న పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి మరో రోజు సెలవు ఇచ్చారు. ఈ నెల 14న ప్రత్యేక క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటి)పై సీఈవో (రాష్ట్ర ఎన్నికల కమిషనర్) ఎంకే మీనా తెలిపారు. ఈ మేరకు సెలవు మంజూరుకు సంబంధించి ఆయా శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే పీవో(ప్రిసైడింగ్ అధికారులు), ఏపీవో (అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు), మిగిలిన పోలింగ్ సిబ్బందికి 14 తేదీన ఈ స్పెషల్ క్యాజువల్ లీవ్(ఆన్ డ్యూటీ) వర్తిస్తుందని ఎన్నికల సంఘం తెలిపింది. అంతేకాదు ఎన్నికల విధుల్లో భాగంగా రిజర్వ్‌డ్ సిబ్బందిగా ఉన్న పీవో, ఏపీవో, ఇతర సిబ్బందిగా డ్రాఫ్ట్ చేయబడిన వారికి ఈ సెలవు వర్తించదు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి మాత్రమే వర్తిస్తుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఈ ఆదేశాలను ఆర్వో (రిటర్నింగ్ అధికారు)లకు తెలియజేయాలన్నారు. ఈ నెల 13న పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది (పీవో, ఏపీవో, ఓపీవో)కి పోలింగ్ సామాగ్రి అప్పగించిన తర్వాత డ్యూటీ సర్టిఫికేట్లు ఇస్తారు. ఈ నెల 14న స్పెషల్ క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటీ) సౌకర్యాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటోంది ఎన్నికల సంఘం. ఈ మేరకు అందరు అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులుగా కలెక్టర్లు, లీవ్ శాంక్షన్ చేసే అథారిటీలకు ఆదేశాలు పంపాలని సీఈవో మీనా కోరారు. ఈ నెల 13న పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి.. ఆ మరుసటి రోజు (మే 14న) స్పెషల్ క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటీ)గా పరిగణించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు ఎన్నికల సంఘాన్ని కోరారు. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా నిర్ణయం తీసుకున్నారు.

## ఫుట్‌బాల్ ఆడిన సీఎం రేవంత్

పర్యటనలు, మీటింగ్‌లతో క్షణం కూడా తీరిక లేకుండా గడిపే సీఎం సరదాగా ఫుట్‌బాల్ ఆడుతూ ఎంజాయ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూవర్సిటీకి వెళ్లిన రేవంత్ అక్కడి విద్యార్థులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ప్రొఫెషనల్ క్రీడాకారుడికి మాదిరిగా స్టూడెంట్స్‌తో కలిసి గోల్ వేసేందుకు మైదానంలో పరుగులు తీశారు. ఆట మధ్యలో సీఎం షూ పాడవడంతో పక్కకు వెళ్లిపోకుండా షూస్ లేకుండానే ఫుట్‌బాల్ ఆడారు. రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీఎమ్ఆర్ఐఈఎస్ ప్రెసిడెంట్ ఫహీం ఖురేషి తదితరులు విద్యార్థులతో కలిసి ఫుల్‌బాల్ ఆడారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సీఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, టీ శాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏం ఏ ఫహీం ఇతరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ ఆడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఆయన గతంలోనూ ఓసారి విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు.

## దేశవ్యాప్తంగా 24 గంటల ఉచిత విద్యుత్

విద్యా విధానాలను మార్చేస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే అది కచ్చితంగా సాధ్యమవుతుందని అన్నారు. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేయడం, రైతులకు మద్దతు ధర కల్పించడం లాంటి హామీలనూ చేర్చారు.

### పది గ్యారెంటీలివే..

1. దేశవ్యాప్తంగా 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా. ఎక్కడా కోతల్లేకుండా నిరంతరం విద్యుత్ అందించడం.
2. ప్రైవేట్ స్కూల్స్ కన్నా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దడం.
3. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ హాస్పిటల్స్‌కి దీటుగా వసతులు కల్పించడం, వైద్యం అందించడం.
4. చైనా ఆక్రమించిన భారత్ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వడం.
5. మోదీ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేయడం.
6. ఎమ్ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం.
7. ఢిల్లీకి పూర్తి స్థాయిలో రాష్ట్ర హోదా కల్పించడం.
8. ఏటా దేశవ్యాప్తంగా 2 కోట్ల మందికి ఉద్యోగాలివ్వడం.
9. అవినీతిరహిత దేశంగా మార్చడంతో పాటు అవినీతికి పాల్పడే వాళ్లపై కఠినంగా వ్యవహరించడం.
10. జీఎస్‌టీని సరళతరం చేయడం, చైనా వాణిజ్యాన్ని అధిగమించడం.

## కోట్లల్లో బెట్టింగులు

నియోజకవర్గాలపై ప్రధానంగా ఫోకస్ చేసిన బెట్టింగ్ రాయుళ్లు కోట్ల రూపాయల బెట్టింగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో అయితే ముఖ్యంగా ఈ ఎన్నికల్లో హాట్ హాట్‌గా మారిన హైదరాబాద్ స్థానం మీద పెద్ద ఎత్తున బెట్టింగ్ నడుస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మల్కాజిగిరి, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ లాంటి సీట్లపై బెట్టింగ్ రాయుళ్లు గట్టిగానే పైసలు పెడుతున్నట్టు సమాచారం. ఇక ఏపీలో అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్, వైఎస్ షర్మిల వంటి నాయకులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలపై కోట్లలో పందాలు కాస్తున్నట్టు తెలుస్తోంది.అంతే కాదండోయ్ కొన్ని ప్రాంతాల్లో అయితే క్రికెట్‌లో బాల్ టూ బాల్, రన్ టూ రన్ ఎలా అయితే బెట్టింగ్ పెడతారో ఇక్కడ కూడా ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి ఎంత మెజార్టీ వస్తుంది ఎంత శాతం ఓటింగ్ నమోదవుతుంది అన్న అంశాలపై కూడా గట్టిగానే బెట్టింగ్ జరుగుతున్నట్టు సమాచారం. అయితే.. పోలింగుకు, ఓట్ల కౌంటింగుకు మధ్య సుమారు 20 రోజుల గ్యాప్ ఉండటంతో బెట్టింగ్ రాయుళ్లు మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు.

వంద రూపాయల బాండ్ పేపర్లపై సంతకాలు చేసి మరీ పందాలు కాస్తున్నారంటే దందా ఎలా నడుస్తుందో చెప్పొచ్చు. కొన్నిచోట్ల ఆన్‌లైన్‌లోనూ బెట్టింగులు నడుస్తుంటే మరికొన్ని చోట్ల మాత్రం క్యాష్ టు క్యాష్ నడుస్తోంది. కాగా ఇప్పటివరకు వచ్చిన సర్వేల ఫలితాల ఆధారంగా రేషియోలు నిర్ణయిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అక్కడున్న స్థానిన నేతల గెలుపు అవకాశాలను బట్టి ఎప్పటికప్పుడు బెట్టింగ్ సరళి మారిపోతుందని జనాలు చెప్తున్నారు. మొత్తంగా ఏపీ, తెలంగాణలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతాయన్న చర్చ నడుస్తోంది. ఇదే క్రమంలో పోలీసులు కూడా గట్టిగానే బందోబస్తు ఏర్పాటు చేశారు. బెట్టింగులు పెట్టే వారిపై డేగకన్ను వేసి ఉంచారు. అయితే పోలీసుల కంట పడకుండా గుట్టుగా ఈ దందా నడిపిస్తున్నారు కొందరు బెట్టింగ్ రాయుళు

## కాంగ్రెస్‌పై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

వ్యవహారాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదు మేరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మధు యాస్కి నివాసంతో పాటు పరిసర ప్రాంతాలను సైతం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ తనిఖీ చేసినట్లు సమాచారం. వారికి అధికారులకు అక్కడ ఎలాంటి ఎన్నికల కార్యక్రమాలు జరిగినట్లు ఆధారాలు దొరకపోవడంతో వెనుదిరిగారు.

## రేవంత్ సమర్ధతకు పరీక్ష

809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఎన్నికల సంఘం అలాంటి ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగాలని నిర్ణయించింది. రాష్ట్ర పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్రం నుండి 175 కంపెనీలు విధుల్లో ఉండనున్నాయి.

### రాజకీయ ఉత్కంఠ

ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా 14 మందిని నియమించారు. జనరల్ పరిశీలకులుగా 17 మందిని నియమించారు. ఇక హోమ్ ఓటింగ్ కోసం 23,247 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకోగా. ఇందులో 21,651 మంది ఓటు వేశారు. ఇక పోస్టల్ బ్యాలెట్ ద్వారా లక్ష 80 వేలకు పైగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలు మూడు పార్టీల కు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. మెజార్టీ సీట్లు సాధించి రేవంత్ తన సమర్థత నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సైతం ఇక్కడే గురి పెట్టింది. కేసీఆర్ అంచనాలు ఏ మేర నిజం అవుతాయనేది కీలకంగా మారుతోంది. మారుతున్న లెక్కలతో ఎన్నికలు రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్నాయి.

## అదానీ, అంబానీ డబ్బులు పంపితే వారికి వ్యతిరేకంగా మాట్లాడను: అధిర్ రంజన్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అదానీ, అంబానీ డబ్బులు పంపితే వారికి వ్యతిరేకంగా తాను మాట్లాడనని అన్నారు. కాంగ్రెస్ నేతలకు టెంపోల్లో డబ్బులు చేరాయన్న ప్రధాని మోదీ ఆరోపణలపై ఒక ఇంటర్వ్యూలో అధిర్ రంజన్ బదులిచ్చారు. ఆ డబ్బు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. తాను దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) వ్యక్తినని, తనకు డబ్బు చాలా అవసరమని తెలిపారు. 'నేను పేదవాడిని. ఎన్నికల్లో పోటీకి నా దగ్గర డబ్బు లేదని బహిరంగంగా చెబుతున్నా. డబ్బు లేకపోతే ఎన్నికల్లో పోరాడడం చాలా కష్టంగా ఉంటుంది. నాకు టెంపో నిండా అవసరం లేదు. అదానీ ఒక బ్యాగు డబ్బు పంపిస్తే సరిపోతుంది' అని అన్నారు.కాగా, డబ్బు పంపితే మీరు పార్లమెంటులో వారికి వ్యతిరేకంగా మాట్లాడతారా? అని ఇంటర్వ్యూ చేసే వ్యక్తి అధిర్‌ను అడిగాడు. 'అవును, వారు మాకు డబ్బు పంపరు కాబట్టి నేను మాట్లాడతా. వారు పంపితే ప్రజలు సైలెంట్ అవుతారు' అని అధీర్ చెప్పారు. అంటే డబ్బు అందితే సైలెంట్ అయిపోతారా? అని ఇంటర్వ్యూయర్ అడిగారు. దీనికి అధీర్ నవ్వుతూ, 'ముందు వారు పంపనివ్వండి' అని అన్నారు.మరోవైపు ఈడీ, సీబీఐ ఉన్నాయి కదా అని ఇంటర్వ్యూ వ్యక్తి అడగ్గా, ఈడీకి ఎవరు భయపడుతున్నారు? అని అధిర్ ప్రశ్నించారు. 'ఈడీ ఇడియట్. అది ప్రధాని మోదీ చెప్పినట్లుగా డ్యాన్స్ చేస్తుంది. ఆపై కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత విడుదల చేస్తుంది. చూడండి, కేజ్రీవాల్‌ను కూడా విడుదల చేస్తారు' అని ఆయన అన్నారు. కాగా, అధిర్ రంజన్ మాట్లాడిన వీడియో క్లిప్‌ను బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాల్ ఎక్స్‌లో షేర్ చేశారు. డబ్బు సంచులు అందితే, పార్లమెంటులో ఏదైనా సమస్య గురించి మౌనంగా ఉంటారని, వారికి డబ్బు రాకపోతే, రచ్చ సృష్టిస్తారని ఆయన (అధీర్) బహిరంగంగా చెప్పారని విమర్శించారు. కాంగ్రెస్, భారత కూటమి అసలు 'హఫ్తా వసూలీ మోడల్'ను అధిర్ బయటపెట్టారని ఆరోపించారు.

## యూపీలో బీజేపీకి భంగపాటు తప్పదు : అఖిలేష్ యాదవ్




లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి యూపీలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), విపక్ష ఇండియా కూటమి 79 స్థానాలను గెలుచుకుంటుందని కేవలం ఒకే ఒక్క స్థానంలో పోటీ ఉంటుందని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బారాబంకిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బారాబంకి ఎస్పీకి కంచుకోట వంటిదని అన్నారు.యూపీలో దళితులు, మైనారిటీలు, ఓబీసీలు ఎన్డీయేను ఓడించబోతున్నారని, ఈ వర్గాలను బీజేపీ మోసగించిందని, వారికి దక్కాల్సిన హక్కులు, గౌరవం దక్కలేదని అఖిలేష్ అన్నారు. అందుకే అణగారిన వర్గాలు ఈసారి కాషాయ పార్టీకి బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీజేపీ తాను తవ్వుకున్న గోతిలో తానే పడిందని, ఈసారి యూపీలో ఇండియా కూటమికి అత్యధిక స్థానాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తమ ఎంపీలు ప్రధానమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. బహుజనులు ఇండియా కూటమికి కాకుండా మరో పార్టీకి ఓటు వేసి వృధా చేయవద్దని అఖిలేష్ విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు.. కారులో రూ. కోటిన్నర నగదు పట్టివేత



అమరావతి : ఎన్నికల బందోబస్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు, ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం సీ విజిల్(%ూము ఙష్ట్రఱర్‌శ్రీవ%) ఫిర్యాదుతో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ విశాఖ ఆర్‌కే బీచ్ పాండురంగపురం వద్ద తనిఖీలు నిర్వహించారు. అటుగా వచ్చిన కారులోని కారులోని వ్యక్తులు అధికారులను చూసి కారును వదిలి పారిపోయారు. అనంతరం కారును తనిఖీ చేయగా అందులో ఉన్న రూ. కోటిన్నర నగదు (%ఝుంష్ట్ర ూవఱఓవ%) ను పట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నగదు ఎక్కడి నుంచి వచ్చింది. ఎవరు పంపించారు. ఎక్కడికి పంపించారు తదితర వివరాలను సేకరిస్తున్నారు.

## ఎట్టకేలకు ఓటీటీలోకి రాబోతున్న

# విక్కీ కౌశల్ 'జర హట్కే జర బచ్కే'




బాలీవుడ్ నటులు విక్కీ కౌశల్, సారా అలీఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జర హట్కే జర బచ్కే' ఫ్యామిలీ డ్రామాగా వచ్చిన ఈ సినిమాను లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్‌తో కలిసి మ్యాడాక్ ఫిలింస్ నిర్మించింది. గతేడాది జూన్ 02న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకుంది. కేవలం రూ.40కోట్లతో నిర్మించిన ఈ చిత్రం రూ.115 కోట్లు వసూళ్లను రాబట్టింది. కొత్తగా పెళ్ళైన దంపతులు వైవాహిక జీవితం కోసం కుటుంబం నుంచి విడిపోయేందుకు చేసే ప్రయత్నాలే ఈ సినిమా కథ. అయితే ఈ సినిమా విడుదలై 11 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ప్రేక్షకులు ఎప్పుడు ఈ సినిమా చూద్దామన్నా నిరాశే ఎదురయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓటీటీ అప్‌డేట్ వచ్చింది.ప్రముఖ ఓటీటీ వేదిక జియో సినిమా ఈ సినిమాను మే 17 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను హిందీలోనే కాకుండా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జియో సినిమా ప్రకటించింది.

## సినీ ఇండస్ట్రీలో విషాదం..

## త్రినయిని సీరియల్ నటి దుర్మరణం



మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శేరిపల్లి(బి) గ్రామం సమీపంలో ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం కుడివైపున హైదరాబాద్ నుంచి వనపర్తి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పవిత్ర జయరాం అక్కడికక్కడే మరణించింది. కర్ణాటకలోని తన స్వగ్రామానికి వెళ్లి తిరిగొస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ యాక్సిడెంట్‌లో పవిత్ర జయరాం బంధువు ఆపేక్ష, డ్రైవర్ శ్రీకాంత్, సహ నటుడు చంద్రకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, పవిత్ర జయరామ్‌కు ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. పెద్దగా చదువుకోకపోవడంతో ఆమె హౌస్ కీపర్‌గా, సేల్స్ గర్ల్‌గా, లైబ్రరీ అసిస్టెంట్‌గా చిన్న చిన్న పనులు చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు ఓ కన్నడ దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా చేరింది. ఆ పరిచయంతో సీరియల్స్‌లో చిన్న చిన్న పాత్రలు చేసింది. కన్నడలో రొబో ఫ్యామిలీ అనే సీరియల్‌తో బుల్లితెరకు ఎంట్రీ ఇచ్చింది. నిన్నే పెళ్లాడతా సీరియల్‌తో తెలుగులో అవకాశం దక్కించుకుంది. త్రినయిని సీరియల్‌తో మంచి పేరు తెచ్చుకుంది.

## యాక్షన్ సీక్వెన్స్ కోసం భారీ సెట్..

# ఫిలిం సిటీలో 'మిస్టర్ బచ్చన్'




టాలీవుడ్ కథానాయకుడు రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ నేపథ్యంలో సాగే సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. మరోవైపు మిస్టర్ బచ్చన్‌ను జులైలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనిపై చిత్రయూనిట్ నుంచి ప్రకటన వెలుబడాల్సి ఉంది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రానికి కెమెరా: ఆయనంక బోస్, సంగీతం: మిక్కీ జే మేయర్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, సమర్పణ: పనోరమా స్టూడియోస్, టీ–సిరీస్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, రచన–దర్శకత్వం: హరీశ్ శంకర్.

## బాలీవుడ్ కెరీర్‌పై జూనియర్ ఎన్టీఆర్

# స్పెషల్ ఫోకస్..

### - ఇంతకీ ఏంటో తెలుసా..?



సినిమాతో గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్ ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి కొరటాల శివ దర్శకత్వంలో నటిస్తోన్న దేవర. ఈ మూవీతో తారక్ బాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. మరోవైపు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం వార్ 2. హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు.బాలీవుడ్‌లో కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు తారక్ ఓ టాప్ ఏజెన్సీని నియమించుకున్నట్టు వార్త ఒకటి బీటౌన్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ ఏజెన్సీ తారక్‌కు యాడ్స్ (వాణిజ్య ప్రకటనలు) తీసుకురావడంతోపాటు అతడి హిందీ సినిమాలకు సంబంధించిన వ్యవహారాలు చూసుకోనుందట. రానున్న రోజుల్లో వార్ 2 సినిమా తర్వాత ఎన్టీఆర్‌కు బీటౌన్‌లో క్రేజ్ మరింత పెరిగిపోవడం పక్కా అని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.లో తెరకెక్కుతున్న వార్ 2లో తారక్ నెగెటివ్ షేడ్స్‌తో సాగే స్పై రోల్‌లో కనిపించనున్నాడని ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

జూనియర్ ఎన్టీఆర్ ఇప్పటికే ఆస్కార్స్ రేసులో ఆర్ఆర్ఆర్‌కు గాను టాప్ -10 బెస్ట్ యాక్టర్లలో స్థానం సంపాదించుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డు సృష్టించాడని తెలిసిందే.



# డ్యుయల్ రోల్‌లో

# విజయ్ దేవరకొండ..

## క్రేజీ టాక్‌లో నిజమెంత..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ రీసెంట్‌గా తన పుట్టినరోజు సందర్భంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్ అందించాడని తెలిసిందే. ఈ ఫ్యామిలీ స్టార్ హీరో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో నటిస్తున్న సినిమా %ఎణ%14. టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నాడు. ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూ మేకర్స్ షేర్ చేసిన లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో విజయ్ దేవరకొండ డ్యుయల్ రోల్‌లో కనిపించబోతు న్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది.ఈ పాత్రల్లో ఒకటి ..యుద్ధవీరుడిగా కనిపించనున్నాడట. ప్రస్తుతానికి దీనిపై అధికారిక ప్రకటన రానప్పటికీ.. ఈ న్యూస్‌ను మాత్రం తెగ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు.బీటలు వారిన నేలపై గుర్రపు స్వారీ చేస్తున్న ఓ లెజెండ్ కథను సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు ప్రకటించారు. 1854–1878 మధ్యకాలంలో సాగే కథతో సినిమా రాబోతున్నట్టు ప్రీ లుక్ పోస్టర్‌తో తెలియజేశారు మేకర్స్. ఇంతకీ విజయ్ దేవరకొండ పోషించబోతున్న ఆ లెజెండ్ పాత్ర ఎవరిదన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. సినిమాలో ఎవరి ఇతిహాస గాథను చూపించబోతున్నారనే దానిపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.

విజయ్ దేవరకొండ మరోవైపు గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కాప్ డ్రామా వీడీ 12లో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ వైజాగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. దీంతోపాటు రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో కూడా సినిమా చేస్తున్నాడు.



తెలుగు, తమిళం, హిందీతోపాటు ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది జాన్వీకపూర్ సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ తన అప్‌కమింగ్ సినిమా మిస్టర్ అండ్ మిసెస్ మహి విడుదల కోసం ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తోంది. ఈ చిత్రం మే 31న విడుదల కానుంది. కిరణ్‌రావు డైరెక్ట్ చేసిన Laapataa Ladies చిత్రాన్ని వీక్షించింది జాన్వీకపూర్.ఈ సినిమా గురించి స్పందిస్తూ.. సినిమాలో లీడ్ రోల్స్ పోషించిన యాక్టర్ల అసాధారణమైన నటనపై ప్రశంసలు కురిపించింది. ఇంత అందమైన కళాఖండాన్ని రూపొందించినందుకు హ్యాట్సాఫ్.. అంటూ డైరెక్టర్ కిరణ్ రావుకు అభినందనలు. ప్రత్యేక పర్‌ఫార్మెన్స్‌తో చాలా ప్రత్యేకమైన చిత్రం. గుండెలకు హత్తుకునేలా ఉంది.. అని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశాన్ని పోస్ట్ చేసింది.ఈ చిత్రం సెప్టెంబర్ 8న 48వ టొరంటో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో స్క్రీనింగ్ అయింది. 2024 మార్చి 1న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన తర్వాత ప్రేక్షకులను అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకోవడంలో విజయవంతమైంది. చాలా మంది తెలుగు ప్రేక్షకులు ఈ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ పెట్టాలని కోరుతుండటం విశేషం.ఈ మూవీని అమీర్‌ఖాన్ ప్రొడక్షన్స్,బ్యానర్లపై కిరణ్‌రావ్, జ్యోతిదేవ్ పాండే, అమీర్ ఖాన్ సంయుక్తంగా నిర్మించారు. నిటాన్షి గోయెల్, స్పర్ష్ శ్రీవాత్సవ్, ప్రతిభ రత్న, అభయ్ దూబే, ఛాయ కదం, రవికిషన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు.

## మారుతున్న సమీకరణాలు

# పాతబస్తీపై పట్టెవరిది.?

### బిజెపి గెలిచే అవకాశాలు ఎక్కువ.?
### మాధవి లత చరిత్ర మార్చేనా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల హడావిడి కొనసాగుతున్న నేపద్యంలో ప్రదాన పార్టీల నాయకులు క్షణం తీరిక లేకుండా ప్రచారం లో పాల్గొంటున్నారు. అయితే ఇక దేశంలోని కొన్ని పార్లమెంట్ స్థానాలలో మాత్రం గెలుపు ఎవరిది అనే విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ నేపద్యంలో హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఈసారి ఎవరు గెలవబోతున్నారు అనే దానిపై కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కాక దేశవ్యాప్తంగా కూడా ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే ఇప్పుడు వరకు ఎంతో మంది రాజకీయ ఉద్దండులు వివిధ పార్టీలపై ఇక్కడ పోటీ చేసినను ఓవైసీని ఓడించిన వారు మాత్రం లేరు. కానీ ఇప్పుడు బీజేపీ నుంచి బరిలోకి దిగిన మాధవి లత ఓవైసీని ఓడించబోతున్నారా అంటే మాత్రం అవుననే సమాధానమే వినిపిస్తుంది. మజ్లీస్ పార్టీ కంచుకోటలో ముమ్మరంగా ప్రచార నిర్వహిస్తున్న మాధవి లత పదునైన ప్రసంగాలతో ప్రజలను ఆకర్షించడంలో దూసుకు పోతున్నారు. అంతేకాక తనను ఎంపీగా గెలిపిస్తే ఏం చేస్తామో అనే విషయంపై స్పష్టమైన హామీలను ఇస్తున్నారు. ఇక ఇప్పటి వరకు ఎంపిగా గెలుస్తు వచ్చిన ఓవైసీ ఇచ్చి మరిచిన హామీలను కూడా ప్రజలకు గుర్తు చేస్తు ఉన్నారు. ఈ క్రమంలోనే మాధవి లత హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో గెలుస్తుందా అనే స్థాయి నుంచి తప్పకుండా గెలిచేస్తుంది అనే నమ్మకం అందరిలో పెరిగిపోతుంది. ఇటీవల హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని ఐదు లక్షల 40 వేల దొంగ ఓట్లను తొలగించడం సంచలనంగా మారింది. అయితే ఈ విషయంపై ఓవైసీ ఎక్కడ స్పందించక పోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. ఇక మాధవిలత ప్రచారం చూసి ఓవైసీ ఎన్నడు లేనివిధంగా తెలుగు పాటలతో హిందు ప్రజలు ఉండే ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం, మరోవైపు ఎప్పుడు లేని విధంగా కాషాయ తలపాగా ధరించి ప్రచార నిర్వహిస్తున్నారు. దీనిని బట్టి ఆయనకు ఓటమి భయం పట్టుకుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక ఓవైసీపై వ్యతిరేకత ఉన్న వాళ్ళందరు కూడా మాధవి లతకు మద్దతుగా నిలిచేందుకు సిద్ధం అవ్వడం, ఇంకోవైపు ఇక ఈ పార్లమెంట్ సెగ్మెంట్లోని మహిళా ఓటర్లు మాధవి లతకు అనుకూలంగా మారడం సంచలనంగా మారింది. కేవలం మహిళా ఓట్లు పడినను ఆమె గెలిచే అవకాశం ఉంది. ఇంకోవైపు దొంగ ఓట్లు పడకుండా బూత్ పోలింగ్ మేనేజ్మెంట్ పకడ్బందీగా నిర్వహించే అవకాశం ఉంది.

కాబట్టి ఇక ఓవైసీ మొదటిసారి ఓటమి చవిచూసే అవకాశాలు అధికంగా ఉన్నాయనే ప్రచారం కూడా జరుగుతుంది. మరి ఏం జరుగనుందో వేచిచూడాలి.

## తెలంగాణలో
# పిడుగులతో వర్షాలు

- వాతావరణశాఖ హెచ్చరికలతో సిఎం సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ఆదిలాబాద్‌లో గాలివాన బీభత్సం
- మెదక్ జిల్లాలో పిడుగుపాటుకు తండ్రీకొడుకుల మృతి



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ):** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష చేశారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల పరిధిలో గాలి వాన, పిడుగులు పడి సంభవించిన నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన ఇద్దరి కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలంలోని గిమ్మగ్రామంలో పిడుగుపాటుకు ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి తగిన వైద్య సాయం అందేలా చూడాలని అక్కడి అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోతే, రైతులు ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో గాలివాన భీబత్సం సృష్టించింది. ఆదివారం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో ధాన్యం తడిసిపోయింది. జైన్థ్ మండలం పిడుగుపాటుకు ఐదుగురికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు. కాగా, మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం రామోజీ పల్లిలో పిడుగుపాటుకు తండ్రి,కొడుకు శ్రీరాములు(45), శివరాజు(15)మృతి చెందాడు. కాగా, రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. పార్లమెంట్ నాలుగో విడుత ఎన్నికలు తెలంగాణ వ్యాప్తంగా జరుగనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి సైతం ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వానలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఉమ్మది ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## పెద్దపల్లిలో తాత పేరును
# నిలబెట్టనున్న మనుమడు గడ్డం వంశీ

**- గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జనం మాటామంతీ**

**- గడ్డం వెంకటస్వామికి రాజకీయ వారసుడిగా అవకాశం - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి పెద్దపల్లి బాధ్యతలు**




**మంచిర్యాల ( ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ తరుపున బరిలోకి దిగిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి మనుమడు , మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తనయుడుగా బరిలోకి దిగారు. దీంతో ప్రచార బాధ్యతలు మంథని ఎమ్మెల్యే, తెలంగాణ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తీసుకున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలు పెద్దపల్లి , మంథని, రామగుండం , చెన్నూరు , మంచిర్యాల , బెల్లంపల్లి , ధర్మపురి లాంటి అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసింది. అయితే అవన్నీ కూడా ఇదే పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉండటం గడ్డం వంశీ కృష్ణకు పూర్తి అనుకూలంగా మారనుంది. ఇదే విషయం జిల్లాలోని ఓటర్లు , ప్రజలు కూడా భావిస్తున్నారు. ఇప్పటికే పెద్దపల్లి షెడ్యూల్ కులాలకు రిజర్వ్ అయినందున ఒకే కుటుంబం నుంచి ఇప్పటికే ఇద్దరు పోటీ చేసి గెలిచారు. ఇప్పుడు గడ్డం కుటుంబం నుంచి ప్రజలకు సేవ చేసేందుకు ప్రస్తుత తరం నాయకుడుగా గడ్డం వంశీ కృష్ణ రంగంలోకి దిగారు. ఇప్పటికే పెద్దపల్లి ఎంపీగా , కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా తన తాత పనిచేశారు. తర్వాత తండ్రి వివేక్ కూడా పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదం పొంది ఎంపీగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తన పెదనాన్న గడ్డం వినోద్ ఎమ్మెల్యేగా , మంత్రిగా పనిచేశాడు. ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన ఊపులో ఈసారి పార్లమెంట్ సీట్లు కొల్లగొట్టాలనీ కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## పోలింగ్ బూత్ వద్ద సెల్ ఫోన్ నిషేధం
## - కేంద్ర ఎన్నికల సంఘం


### జాగ్రత్తగా ఓటు వేయాలని సూచన



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్ బయటకు వెళ్లేటప్పుడు ఎవరూ తన మొబైల్‌ని తీసుకెళ్లకూడదు. ఓటింగ్ బూత్‌లలో మొబైల్ ఫోన్‌లను తీసుకెళ్లడంపై నిషేధం ఉంది. అక్కడికి వెళ్లి తిరిగి వచ్చే బదులు మీ మొబైల్‌ని మీ వెంట తీసుకెళ్లకండి.

మీరు కుటుంబ సమేతంగా వెళుతున్నప్పటికీ, ఒకరు మొబైల్ ఫోన్‌ను చూసుకుంటూ బయట కూర్చోవలసి ఉంటుంది. దయచేసి ఓటు వేసేటప్పుడు దయచేసి స్లిప్ కనిపించే వరకు అంటే ఒక ఏడు సెకన్ల వరకు బటన్‌ను నొక్కి ఉంచండి. ఒక బీప్ సౌండ్ ధ్వనిస్తుంది. ఈవీఎం మెషీన్‌లోని బటన్‌ను నొక్కినప్పుడు, వీవీప్యాట్ స్లిప్ బయటకు వచ్చే వరకు బటన్ నుండి వేలిని తీసివేయకూడదని గుర్తుంచుకోండి. వీవీప్యాట్ స్లిప్‌తో మీ ఓటును నిర్ధారించారని నిర్ధారించుకోండి.

## ఉండవల్లిలో ఓటేయనున్న చంద్రబాబు



**అమరావతి ( ప్రశ్న న్యూస్ ) :** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి నెలకొంది. సోమవారం అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఉండవల్లిలో నేటి ఉదయం 7.00 గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓటు వేయనున్నారు. ఉండవల్లిలోని గాదె రామయ్య - సీతారావమ్మ మండల పరిషత్ పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే పోలింగ్ నేపథ్యంలో ఆయా కేంద్రాల చుట్టుపక్కల పరిసరా ప్రాంతాల్లో ఎన్నికల సంఘం పటిష్ట భద్రత చర్యలు చేపట్టింది. ఏపీలో ఏలాంటి ఘర్షణ వాతావరణం చోటుచేసుకోకుండా పోలీసులు భారీ భద్రత చర్యలు చేపట్టారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు నిరంతరం ఎన్నికల సరళి పకడ్బందీగా జరిగేలా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుంది. ఉదయం 7 గంటల నుంచి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని 96 ఎంపీ స్థానాల కోసం పోలింగ్ జరుగనుంది.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588